


5వ పేజీ...

# సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 04, జూన్ 2025 | 16 పేజీలు





# డిగ్రీ.. డీలా..!

2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

డిగ్రీ కాలేజీల్లో నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. సాంకేతిక, ఉపాధి కోర్సుల్లో చేరుతుండడంతో డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా తయారవుతుంది. ఒక్కొక్క విద్యా సంవత్సరాన్ని పరిశీలిస్తూ వస్తే ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో పలు డిగ్రీ కాలేజీలు మూతవేసిన సంఘటనలు కూడా నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో నెలకొంది. ఇంతకుముందు 100 వరకు డిగ్రీ కాలేజీలు ఉండగా ప్రస్తుతం మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో 61 డిగ్రీ కళాశాలలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి విద్యా సంవత్సరం విద్యార్థులు లేక డిగ్రీ కళాశాలలు నిర్వహించలేక మూత వేస్తున్నారు. సహజంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో చేరాలి. కానీ ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ కోర్సుల్లో చేరుతూ భవిష్యత్తును చక్కదిద్దుకుంటున్నారు. దీంతో డిగ్రీ కాలేజీల్లో నిర్వహిస్తున్న బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి, బిఎ కోర్సులైన ఈపీపీ, హెచ్ ఈ పి, బీకాం తదితర కోర్సులలో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఈ క్రమంలో మూత వేయడం తప్ప మరో మార్గం కనిపించని పరిస్థితి నెలకొంది.

- తగ్గుతున్న ప్రవేశాలు
- ప్రవేశాల పెంపుపై ఫోకస్
- రెండవ, మూడవ విడతలో పెరుగుతాయని ఆశాభావం
- ఇంటర్ పూర్తి కాగానే సాంకేతిక, ఉపాధి కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి
- మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో 61 డిగ్రీ కళాశాలలు

గత మూడు విద్యా సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీల్లో ఆశించిన స్థాయిలో ప్రవేశాలు లేక ఈ యాజమాన్యాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విద్యా సంవత్సరం పై ఆశలు పెట్టుకున్నప్పటికీ పరిస్థితులు ఆశాజనకంగా లేకుండా పోయాయి. కొత్త కోర్సులను ప్రవేశ పెడుతూ విద్యార్థులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ అడ్మిషన్లు అంతంత మాత్రమే కొనసాగుతుండడంతో డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నారు. మే 29న దోస్త్ మొదటి విడత జాబితా విడుదల చేశారు. ఈ దశలో ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో కేవలము 9.2 శాతం సీట్లు మాత్రమే కేటాయించారు. ఒక విధంగా



2వ పేజీలో..

## రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కేతపల్లి. ప్రభాతవార్త .జూన్ 3**

ఈనెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ఆయా గ్రామాలలోని రైతులందరూ హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కేతేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులపై తహసిల్దార్ ,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కేతేపల్లి మండలంలో మొదటి రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులపై వివరాలను ఇన్చార్జి తహసిల్దార్ ఎం ఏ సత్తార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి దరఖాస్తులు వచ్చాయని? సదస్సులకు ఎంతమంది హాజరయ్యారని? అడిగారు. రెవెన్యూ సదస్సులకు అందరు హాజరవుతున్నారా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా?




2వ పేజీలో..

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, ఆర్బీఎస్కె వైద్యాధికారులు, ఉప జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగి, చికెన్ గునియా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని

# డిగ్రీ.. ఢీలా

**(మొదటి పేజీ తరువాయి..)**

చెప్పాలంటే కొన్నిచోట్ల ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల నమోదు కాస్త వరవాలేదు అనుకుంటున్నారు. కానీ ప్రైవేటు కాలేజీల్లో విద్యార్థుల నమోదు అంతంత మాత్రం గానే ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10 కాలేజీల్లో ఒక విద్యార్థి కూడా చేరలేదని సమాచారం. మరో 21 కాలేజీల్లో 10 లోపు మాత్రమే విద్యార్థులు చేరినట్లు యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఇక రెండవ, మూడవ విడత కౌన్సిలింగ్ పై ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థులను చేర్పించేందుకు ఏ విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు ఇక డిగ్రీ కాలేజ్ యాజమాన్యాలు, లెక్చరర్లు కూడా ప్రచారం నిర్వహించగా తప్పదం లేదు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు అయిన విద్యార్థుల వివరాలను సేకరించి డిగ్రీ కాలేజీల్లో చేర్పించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రెండవ, మూడో విడతలో అడ్మిషన్ల సంఖ్య పెరిగితేనే కాలేజీల మనుగడ ఉంటుంది. లేని పక్షంలో మూసివేయక తప్పదు అంటున్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో 61 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. అందులో 50 ప్రైవేటు, 11 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో నిర్వహిస్తున్న కోర్సుల్లో మొత్తం 24,240 సీట్లు ఉన్నాయి. అయితే మొదటి విడతలో 2,230 సీట్లు మాత్రమే కేటాయించారు. 11 ప్రభుత్వ కాలేజీల్లో 6,360 సీట్లకు గాను 1404 సీట్లు, 50 ప్రైవేటు కాలేజీల్లో 17,880 సీట్లకు గాను 826 మాత్రమే కేటాయించారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా నల్లగొండ నాగార్జున ప్రభుత్వ అటానమస్ కాలేజీలో 1560 సీట్లకు 668, నల్లగొండ ప్రభుత్వ అటానమస్ మహిళా డిగ్రీ కళాశాలలో 1260 సీట్లకు 540 కేటాయించారు. మొదట విడతలో చేసిన కేటాయింపులో ఎంతమంది విద్యార్థులు చేరారు అనేది తెలియాల్సి ఉంది. 202425 విద్యా సంవత్సరంలో కూడా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాయి. ఈ పరీక్షలు కూడా పలుసార్లు వాయిదా వేస్తూ చివరకు మే మాసంలో నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కావడం లేదు. ఈ సమస్య కూడా యాజమాన్యాలకు తలనొప్పిగా మారింది. విద్యార్థులకు హామీలు ఇస్తూ కాలేజీల్లో చేర్పిస్తున్నప్పటికీ ఆ తర్వాత ఆచరణలో కార్యరూపము జరగకపోవడంతో యాజమాన్యాలు తల ఎత్తుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో సమస్యలు వచ్చి పడుతున్నాయి. విద్యార్థుల ఆసక్తికి తగ్గట్లుగా డిగ్రీ కాలేజీల్లో సాంకేతిక, ఉపాధి కోర్సులను ప్రవేశపెడితేనే ప్రవేశాల సంఖ్య పెరిగి డిగ్రీ కళాశాలలు బలోపేతం అవుతాయి. లేనిపక్షంలో వాటి మనుగడ ప్రశ్నార్థకంగానే మిగులుతుంది. క్వాలిఫైడ్, అనుభవం కలిగిన లెక్చరర్స్ ఉన్నప్పటికీ విద్యార్థులు చేరకపోవడంతో కళాశాలలు ప్రారంభించి ఉపయోగం లేకుండా పోతుంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పెద్దపెద్ద పట్టణాలు, నగరాలకు వెళ్లి ఇష్టమైన కోర్సుల్లో చేరి ఒకవైపు చదువుతూ మరోవైపు పార్ట్ టైం జాబ్ చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఇది కూడా డిగ్రీ కాలేజీల యాజమాన్యాలకు అనుకూలించడం లేదు. ఇది ఇలా ఉండగా రెండవ, మూడవ విడత లో సీట్ల కేటాయింపు ఒప్పు పెరుగుతుందని మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధికారులు అంటున్నారు. దీంతో అడ్మిషన్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. రెగ్యులర్ డిగ్రీ కోర్సులు పూర్తిచేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ విద్యార్థులు చేరేందుకు ముందుకు రాకపోవడం అర్థం కాని సమస్యగా మారింది.

విద్యార్థులు, తల్లిదండ్రులను కలిసి అవగాహన కల్పించి డిగ్రీ కోర్సులు చదివితే కలిగే ప్రయోజనాలు తెలియజేస్తే కొంతమేరకు అడ్మిషన్ల సంఖ్యను పెంచవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ చురుగ్గా సాగుతుంది. ఒకవైపు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరోవైపు ప్రైవేటు , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాలేజీ లతోపాటు మోడల్ స్కూల్స్ లో కూడా అడ్మిషన్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక జూన్ మాసం అంతా ఇంటర్మీడియట్, డిగ్రీ తదితర కోర్సులలో ప్రవేశాలు జరగనున్నాయి.

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సమావేశంలో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూన్ 03, ప్రభాతవార్త :**

విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తూ, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు.వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్య టించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో ఉపయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్ట్ల వారీగా విధులు కేటాయించాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవెన్యూ శాఖ నుంచి వస్తుందని,అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గురువారం మండల/ మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షి తంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు.

విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా లి, ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్ పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్ధన్, పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఆయా గ్రామాల్లో సదస్సు నిర్వహించే విషయాన్ని ముందే టాంటాం ద్వారా ప్రజలకు తెలియజేయాలని, అంతేకాక గ్రామంలో ఉన్న రైతులందరూ సదస్సుకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలని ఆమె సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిల్వ నీరు ఉన్నచోట మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పిహెచ్ఈఎల్ నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసులను వివరాలను తెప్పించి ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్రైడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100!! బర్త్ ప్లానింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, గర్భిణీలకు అన్ని చెకప్ లు జరిపించి సేవలందించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ టీకా వ్యాధి నివారణ కార్యక్రమం క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు. క్షయ, కుష్టు వ్యాధి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులందరికీ క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు మధ్యాహ్నం వేళలో తమ పరిధిలోని సబ్ సెంటర్ లను తనిఖీలు చేయాలని రాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కోటిరత్నం, డిప్యూటీ డిఎంహెచ్వో కోదాడ జయమనూరి, డాక్టర్ నాజ్య, డాక్టర్ శ్రీశైలం, వైద్య అధికారులు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం..

**- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి..**

**- బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, జూన్ 3 – ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు.మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.

# నాణ్యమైన విత్తనాల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 3:*



ప్రతి రెవిన్యూ గ్రామానికి రెండు కే ఎన్ ఎం 1638, వరి వంగడాలను , ఒకటి పెసర ఎం జి జి385 వంగడాల పంపిణీ కార్యక్రమాన్ని కొత్తపల్లి రైతు వేదికలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ నాణ్యమైన విత్తనాలను అధికారుల సలహాలు సూచనలు పాటించి సాగు చేయాలని, మంచి సస్యరక్షణ పద్ధతులను అవలంబించి విత్తనాలను పండించి చివరికి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలెం అగ్రనమీ శాస్త్రవేత్త కే మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నాణ్యమైన విత్తనాలను అభ్యుదయ రైతులకు ఇచ్చి వారి నుండి విత్తన ఉత్పత్తి చేయించి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించడం ద్వారా రైతులను నాసి, నకిలీ విత్తనాల బారి నుండి రైతులను కాపాడాలని ప్రభుత్వం, పరిశోధనా స్థానం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కావున రైతులు దీనిని చాలా జాగ్రత్తగా యాజమాన్య పద్ధతులను పాటించి సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓ.సరిత వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనంతోనే రైతులకు లాభాలు

**పిఏసిఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి**



**పెద్ద అడిశర్లపల్లి 03 జూన్, ప్రభాతవార్త:** ప్రతి రెవిన్యూ గ్రామానికి రెండు కే ఎన్ ఎం 1638, వరి వంగడాలను, ఒకటి పెసర ఎం జి జి385 వంగడాల పంపిణీ కార్యక్రమాన్ని రైతు వేదికలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ నాణ్యమైన విత్తనాలను అధికారుల సలహాలు సూచనలు పాటించి సాగు చేయాలని, మంచి సస్యరక్షణ పద్ధతులను అవలంబించి విత్తనాలను పండించి చివరికి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నాణ్యమైన విత్తనాలను అభ్యుదయ రైతులకు ఇచ్చి వారి నుండి విత్తన ఉత్పత్తి చేయించి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించడం ద్వారా రైతులను నాసి, నకిలీ విత్తనాల బారి నుండి రైతులను కాపాడాలని ప్రభుత్వం, పరిశోధనా స్థానం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. రైతులు దీనిని చాలా జాగ్రత్తగా యాజమాన్య పద్ధతులను పాటించి సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రావుల పాండు, అధికారులు సర్దార్, జ్యోతి ,ఎస్ జ్యోతి, డెబోరా, రైతులు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి సైదయ్య గుండాల శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయ భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించిన భువనగిరి జోన్ డీసీపీ అక్షన్స్ యాదవ్....

బ్యాక్ స్కానర్స్ .డోర్ మెటల్ డిటెక్టర్స్ తో పటిష్టమైన భద్రత కల్పించేందుకు చర్యలు..

**యాదగిరిగుట్ట జూన్ 3 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు మంగళవారం భువనగిరి జోన్ డిసిపి అక్షన్స్ యాదవ్ యాదాద్రి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు..ముఖ్యంగా భక్తులు కొండపైకి చేరుకునే మెట్ల మార్గము ధర్మ దర్శన క్యూలైన్ కాంప్లెక్స్ వివిపి లిఫ్ట్ మార్గాలలో ఆలయానికి చేరుకునే ప్రతి భక్తుడు ని బ్యాక్ స్కానర్స్ డోర్ మెటల్ డిటెక్టర్ తో పరిశీలించిన అనంతరం స్వామివారి ఆలయంలోకి చేరుకునే విధంగా అన్ని మార్గాల్లో బ్యాక్ స్కానర్లు డోర్ మెటల్ డిటెక్టర్ ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా భద్రతా పరమైన చర్యలపై భువనగిరి జోన్ పోలీస్ అధికారులు ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు. ఆలయ డిఈఓ భాస్కర్ శర్మ . ఆలయ సివిల్ ఈఈ దయాకర్ రెడ్డి. ఏఈఓ రామారావు .భువనగిరి టౌన్ సిఐ రమేష్. యాదగిరిగుట్ట టౌన్ సిఐ భాస్కర్. ఎస్సై ఉదయ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు..

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని వినతి

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్



**దేవరకొండ, జూన్ 03, ప్రభాత వార్త:** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని, విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 25 శాతం సీట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లను కోరారు. మంగళవారం పట్టణంలో ఉన్న ఆర్డీవో కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (5) ప్రకారం ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు చేయడం కోసం స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం వలన దళిత, గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి అనుమతి పొంది ప్రజల వనరులను ఉపయోగించుకుని ధనార్జన ధ్యేయంగా కోట్లాది రూపాయలు లాభాలు పొందుతున్నారు తప్ప సమాజ అభివృద్ధికి ఉపయోగ పడడం లేదని చెప్పారు. జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో విద్యాహక్కు చట్టం అమలు జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపట్టి చట్టాన్ని అమలు అయ్యేంతవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్, మోహన్ నాయక్ ఉన్నారు,




# తాటిచెట్టు పైనుండి జారీపడిన గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

*తుంగతుర్తి . జూన్ 3. ప్రభాతవార్త*

మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన గీతకార్మికుడు పంజాల సోమయ్య రోజువారి కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కడానికి వెళ్ళాడు. తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తుండగా ప్రమాద వశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడడం తో నడుము వెన్ను పూస. చేయి విరగడంతో ఆపస్మారక స్థితిలోకి చేరాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడనే విషయాన్ని కుటుంబ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ ,గుండగాని కిరణ్ గౌడ్ లు వెళ్లి పరామర్శించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్ జూన్ 03 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి బస్టాప్ వద్ద వడాయిగూడెం బస్టాప్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలలా.. యాదగిరిగుట్టకి చెందిన కీర్తి వెంకటేశ్వర్లు (60) ట్రైలర్ వృత్తిలో భాగంగా టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై వడాయి గూడెం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వడాయిగూడెం బస్ స్టాప్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా యాదగిరిగుట్ట నుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కీర్తి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు.

# తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ..

*ఆలేరు జూన్ 3 ప్రభాతవార్త*



ఆలేరు ఎస్సీ కాలనీకి చెందిన తాటికాయల దీపకళ ఇంట్లో దొంగతనం జరిగింది. గత ఆదివారం ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి హైదారాబాదుకు వెల్లారు. మరుసటి రోజు రాత్రి ఇంటికి చేరుకున్నారు. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి బీరువాను చూడగా అందులోని 7 తులాల బంగారం, 60 తులాల వెండి నగలు, రూ. 2లక్షల నగదు అపిరణకు గురైనట్లు గుర్తించారు. సంఘటన స్థలిని యాదాద్రి ఏసిపి శ్రీనివాసనాయుడు, స్థానిక సీఐ ఎం. కొండల్రావు పరిశీలించారు. బాధితురాలు దీపకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఆలేరు ఎస్ హెచ్ ఓ కొండల్ రావు మంగళవారం రాత్రి తెలిపారు

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

*సూర్యాపేట టౌన్, జూన్ 03, ప్రభాతవార్త:*



ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట అప్జల్ రైస్ మిల్ ప్రాంతానికి చెందిన సారగండ్ల సాయికుమార్ అలియాస్ ఆంజనేయులు తండ్రి లేట్ పిచ్చయ్య వయస్సు 29 సంవత్సరాలు గత మూడు సంవత్సరాలుగా పొట్టి శ్రీరాములు సెంటర్లో ఐఫోన్ టెక్ (ఆండ్రాయిడ్ హార్డ్వేర్ సాఫ్ట్వేర్) అనే పేరు మీద షాప్ నిర్వహిస్తున్నాడు. ఇటీవల అతను ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే బంధువులు సాయికుమార్ మృతి పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**గరిడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ (31) అనే వ్యక్తి హుజూర్‌నగర్ వైపు నుంచి గరిడేపల్లికి మోటార్‌సైకిల్ పై వస్తుండగా రాయినిగూడెం గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సందీప్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

**తహసీల్దార్ జయశ్రీపెద్ద**

**అడిశర్లపల్లి, 03 జూన్ ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని తహసీల్దార్ జయశ్రీ అన్నారు,మంగళవారం నాడు మండలంలోని మల్లపురం గ్రామంలో భూభారతి సదస్సు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి భూ భారతి చట్టంలో రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను, ఏర్పాటు చేసినప్పుడు రైతులందరూ మీ భూమికి సంబంధించిన పత్రాలను సమస్యలు ఉన్న యెడల సంబంధిత ధ్రువపత్రాలు యుక్తముగా ఆర్జీలను దాఖలు పరిచి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోగలరని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శివశంకర్,ఆర్ఐ శ్రీను నాయక్, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు



# రైతులకు విత్తన కిట్లు పంపిణీ



నడిగూడెం, జూన్ 3, (ప్రభాతవార్త):
మండల కేంద్రమైన నడిగూడెం రైతు వేదికలో మంగళవారం గ్రామ గ్రామాల నాణ్యమైన విత్తనం లాభసటి వ్యవసాయానికి సోపానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 33 మంది రైతులకు విత్తన కిట్లు పంపిణీ చేశారు. పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం పై కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు రైతులకు అందజేయబడుతుంది అన్నారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు నాగేశ్వరరావు సూచన మేరకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడింది అన్నారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అని విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలి ఎంపిక చేయబడిన రైతు వ్యక్తులు పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాల విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలు దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని ముఖ్య ఆశయమని వ్యవసాయ అధికారి ఆర్ దేవప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మానిటరింగ్ అధికారి వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ రామకృష్ణ బాబు ఏ ఈ ఓ లు పిచ్చయ్య ఉప్పయ్య రేణుక ఎంపిక చేసిన రైతులు పాల్గొన్నారు.

# రైతులు అవగాహన తో పంటలు వేయాలి



మునగాల జూన్ 3 ప్రభాతవార్త
రైతులు అవగాహనతో పంటలు వేయాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త వి. మానస కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కే.వి.కే నందు లభించే వివిధ కూరగాయల, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను చెప్పారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చుని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త రామకృష్ణ బాబు మండల వ్యవసాయ అధికారి బి.రాజు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మ, భవాని,నాగు రైతులు యాదగిరి, వెంకట్ రెడ్డి, నగేష్, కోటిరెడ్డి, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపిల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధాకృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు



మునగాల జూన్ 3 ప్రభాతవార్త
నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడును సాధించవచ్చు అని వ్యవసాయయూనివర్సిటీశాస్త్రవేత్త రామకృష్ణ బాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోపంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనం రైతు నేస్తం లో భాగంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వరి, పెసర పంటలలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 1015 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలిపారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 23 సంవత్సరాల పాటు వాడుకోవచ్చు అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ఇద్దరు వరి రైతులకు రీవీలే 1638 రకం, ఒక్కరికీ పెసర్లు ఎంబి385 విత్తనం మినీ కిట్లు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందిస్తున్నామన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించనున్నట్లు తెలిపారుఈ రైతులు వారికి అందించిన విత్తనాలతో అర ఎకరం భూమిలో పంట సాగు చేసి పండించిన తర్వాత ఆ పంటను తిరిగి రైతులకు విత్తనాలు అందించాలన్నారు. పంట పూర్తయ్యలోపులు చాలాసార్లు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆ పంటను సందర్శిస్తామన్నారు. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 23 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం ముందుకు తీసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస !! కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి.రాజు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మ, భవాని,నాగు రైతులు యాదగిరి, వెంకట్ రెడ్డి, నగేష్, కోటిరెడ్డి, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపిల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధాకృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి భూభారతి

నడిగూడెం, జూన్ 3, (ప్రభాతవార్త):
రైతులు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సరిత తెలిపారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడారు. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అందజేయాలన్నారు. సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను కూడా స్వీకరించారు. ఈనెల 17 వరకు సదస్సులు జరగనున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో వివిధ భూ సమస్యలకు సంబంధించి 35 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.







## భూ భారతిలో భూ సమస్యల పరిష్కరించుకోవాలి అదనపు కలెక్టర్ రాంబాబు



మునగాల జూన్ 3 ప్రభాతవార్త
భూ భారతిలో భూ సమస్యల పరిష్కరించుకోవాలని అదనపు కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల లో భాగంగా కొక్కిరేణి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూ సమస్యలను రైతులు భూభారతిలో పరిష్కరించుకునే విధంగా దరఖాస్తుల అందించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సిహెచ్. సూర్యనారాయణ తహసీల్దార్ భూసిరెడ్డి. రామకృష్ణారెడ్డి ఆర్ ఐ రామారావు, సునీల్ గవస్కర్. అశోక్. శ్రీను, సంపత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు



నడిగూడెం, జూన్ 3, (ప్రభాతవార్త):
స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండి. మోలానా మంగళవారం క్రీడా దుస్తులను అందజేశారు. వేసవి క్రీడా శిబిరంలో విద్యార్థులు పలు క్రీడల్లో మంచి నైపుణ్యాలను ప్రదర్శించారని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి జానీమియా వి ఎల్ ఎన్ చారి కోచ్ నాగేశ్వరరావు, సత్యనారాయణ, విజయ రామారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా శిక్షణ తరగతులు

నడిగూడెం, జూన్ 3, (ప్రభాతవార్త):
ఈనెల 10 నుంచి 12 వరకు హుజూర్నగర్ పట్టణంలో సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ తెలిపారు. ప్రాధాన్యతను సంతరించుకున్న శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ శిక్షణా తరగతులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచిందన్నారు. శిక్షణ తరగతుల్లో రాజకీయపరమైన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల విజయవంతానికి సహకరించాలన్నారు.

## జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి

మునగాల జూన్ 3 ప్రభాతవార్త
జూనియర్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో జూనియర్ లెక్చరర్ గెస్ట్ పోస్టులకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఎస్సీ బీఈడీ టెట్ క్వాలిఫై అయిన వారు ఈ నెల 4 నుంచి 7 తేదీ వరకు పాఠశాల ప్రత్యేక అధికారి సునీత కు అందించాలన్నారు. జూనియర్ లెక్చరర్ గా తెలుగు, ఇంగ్లీష్ ,మ్యాథ్స్ , ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయో సైన్స్, జువాలజీ బోధించే విధంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు ఎంపీసీ బైపీసీ విద్యార్థులకు విద్య బోధన చేయాలన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

*భువనగిరి, జూన్ 3 ప్రభాత వార్త:*

జూన్ 6న యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్న సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారుల ను జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు ఆదేశించారు .మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటన సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు.పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇ ఇ అర్ అండ్ బి , ఎస్సీ ఇరిగేషన్, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , హార్టికల్చర్ డిపిఆర్ఓ,సివిల్ సప్లై , ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక



పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, జెడ్పీ సీఈఓ శోభారాణి,డిఆర్డిఏ నాగిరెడ్డి, ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , పోలీస్ అధికారులు ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



*రామన్నపేట, జూన్ 3 ప్రభాతవార్త*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ లాల్ బహదూర్ సూచించారు. మంగళవారం మండలంలోని బోగారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని కోరుతూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలను పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూసమస్యలు, సర్వేనంబర్ మిస్సింగ్, పట్టా పాస్‌బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్ బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తామనారు. భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీక రిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో కూడా అప్లై చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తు లను అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శోభ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సిబ్బంది స్రవంతి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో ప్రతి రైతుకు మేలు

*బీబీనగర్, జూన్ 3 ప్రభాతవార్త*

:ప్రతి రైతుకు మేలు చేసే విధంగా భూభారతి చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టంతో రైతులు ఇబ్బంది పడ్డారని, రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మొదలయ్యాయని భువనగిరి నియోజకవర్గంలో మొట్టమొదటిగా మహాదేవపురం గ్రామంలో, వేణుగోపాల స్వామి కొలువైన గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు ప్రారంభం కావడం సంతోషంగా ఉందని రైతుల సమస్యలు పరిష్కారం అవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలోకి నేరుగా రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యల పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయముకు సంబంధించిన తొమ్మిది ఎకరాల భూమి ఇతరుల పేరు మీద ఉన్నట్లు ఈవో దరఖాస్తు ఇవ్వగా వెంటనే దానిని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం ఆయంలో రైతుల సమస్యలు పట్టించుకున్న



దాఖలాలు లేవని, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. మరి మీ చట్టం సక్రమంగా లేకపోవడం, లోప భూయిష్టంగా ఉండడం వల్ల రైతుల సమస్యను పరిష్కారం కాలేదని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి చట్టం వల్ల రాష్ట్రంలో 10 లక్షల సదా బైనామాల పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణికి విధివిధానాలు లేవని, కనీసం చట్టం కూడా చేయలేదని అన్నారు. భూభారతి చట్టం పూర్తిగా విధివిధానాలతో రూపొందించి చట్టబద్ధం చేసినట్లు తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హాయంలో రెవెన్యూ సదస్సులు పరిష్కారమయ్యాయి అని, తిరిగి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హాయంలో భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల రమేష్ పాల్గొన్నారు.

# తమ విత్తనాలను తామే పండించుకోవాలి

*వలిగొండ జూన్ 3 ప్రభాతవార్త:*

రైతులు తమ విత్తనాలను తామే పండించుకోవాలని అగ్రికల్చర్ ప్రొఫెసర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ, తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహించిన నాణ్యమైన విత్తనం ప్రతి గ్రామానికి అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు తమ విత్తనాలు తామే తయారు చేసుకొని మిగతా రైతులకు అందించాలని అన్నారు. అవగాహన కా ర్యక్రవం అనంతరం వరి రకము కే ఎన్ ఎం 1638 రకము 60 కింటలు, పెసర్లు డ బ్ల్యూ జి జి 30 కిట్లను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేందర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.






# ప్రచార జాత నిర్వహించడం అభినందనీయం

*భువనగిరి, జూన్ 3 ప్రభాతవార్త :*

: ప్రభుత్వపాఠశాలలోకొనసాగుతున్న విద్యా బోధనపై క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు .మంగళవారం ఆయన విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ప్రచార జాతా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు సమాజానికి వివరించే ప్రయత్నం యూ టీ ఎఫ్ చేయడం హర్షణీయంమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు,వృత్తి నిబద్ధత ఉన్న ఉపాధ్యాయుల కృషి వల్ల ఇటీవలి 10 వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిన విషయాన్ని తెలియజేసి నూతన విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలని కోరారు.ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులకు 67 సైకిళ్లను ఉచితంగా అందించామని,ఈ సంవత్సరం 200 సైకిళ్లను ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ, ఏ.డి.ఎన్.ప్రశాంత్ రెడ్డి,టీ.జే.ఏ.సి నాయకులు ఎం.ఉపేందర్ రెడ్డి,యు. .టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్,జిల్లా నాయకులు ఎం.యాదయ్య,సైదులు, వనిత తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు మీ గ్రామంలోనే పరిష్కారం అవుతాయి

*వలిగొండ జూన్ 3 ప్రభాతవార్త*



: భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు మీ గ్రామంలోని పరిష్కారం అవుతాయని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా భూభారతి (ఆర్. ఓ ఆర్) చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అధికారులే మీ గ్రామానికి వచ్చి భూ సమస్యలు అడిగి పరిష్కరిస్తారన్నారు. రెవెన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో రెవెన్యూ అస్త్రాలను పరిశీలించారు. గ్రామంలోని రైతులను వారి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను తెలియజేసి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరికి రెవెన్యూ అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూభారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసు పుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని,అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీలు మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. భూభారతి సేవలను గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం మండలంలోని గోకారం ఐకెపి ధాన్యం కొనుగోలును కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున కొనుగోలు కేంద్రాన్ని మూసి వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. మిల్లులకు తరలించిన వెంటనే అన్లోడ్ చేసి ట్రక్ షీట్ లో వెంటనే నమోదు చేసి , 48 గంటల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మార్వో రమాకాంత్ శర్మ



చింతపల్లి,3జూన్.(ప్రభాతవార్త):

భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా జూన్ 3వ తేదీనుండి 18వ తేదీవరకు రెవెన్యూ గ్రామాలలో ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులను రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి తహసీల్దార్ రమాకాంత్‌శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.భూ యజమానులు,రైతులు తమ భూమి రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా,ఏ ఇతర భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో నిర్వహించే ధరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.మంగళవారం రెవెన్యూ సదస్సు వర్కలా, నెల్వలపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరిగిందన్నారు.వర్కాల గ్రామంలో 24 అప్లికేషన్లు,నెల్వలపల్లి గ్రామంలో 23 అప్లికేషన్‌లను రైతులనుండి తీసుకోవడం జరిగిందన్నారు. బుధవారం కొక్కిరాల, గౌరారం,పికె మల్లేపల్లి గ్రామాలలో నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్,ఆర్‌ఐలు సునీత,రామారావు,రెవెన్యూ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలి



చండూరు రూరల్,3జూన్.(ప్రభాతవార్త):

ప్రభుత్వ పథకాలను రైతులందరూ ఉపయోగించుకోవాలని మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం బంగా రిగడ్డ రైతువేదికలలో వరి,పెసర పునరుత్పత్తి విత్తనాలను రైతుల కు పంపిణీ చేశారు.నకిలీ విత్తనాలు,పురుగుల మందులు అమ్మకుండా నిరోధించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారము,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుజావుద్దీన్,పల్లె వెంకన్న,మార్కెట్ డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,నలపరాజు రామలింగయ్య, ఎఫ్‌ఎస్‌సిఎస్ డైరెక్టర్ కట్ట భిక్షం,మాజీ సర్పంచులు అబ్బనబోయిన లింగయ్య,మేకల వెంకట్, పాల్వాయి దామోదర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి ఇరిగి రాజు,మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



మేళ్లచెరువు జూన్ 3 ప్రభాతవార్త

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సు ప్రారంభంలో హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు మాట్లా డుతూ భూములు కలిగియున్న ప్రతి ఒక రైతు భూభారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని, గ్రామాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నర్సరీలను, గతంలో నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచాలని కోరారు. రెవిన్యూ సదస్సులో అధికారులు రైతుల నుంచి సుమారు 300 దరఖాస్తులను తీసుకున్నారు. దరఖాస్తుల సమస్యలన్నీ, పనులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి,లూనావత్ శ్రీధర్‌నాయక్,రామిడి జానకిరాంరెడ్డి, మహ్మద్ మోషన్‌బాబా,హసావత్ సుశీల,వెంకటేశ్వర్లు, ఇందిర, యూసుఫ్,నర్సింహారావు,శేఖర్‌బాబు,సునీల్,ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్,రెవిన్యూ సిబ్బంది,మాజీ ప్రజాప్రతినిధులు,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సారధ్యంలో మేళ్లచెరువులో బడిబాట




మేళ్లచెరువు జూన్ 3 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, రామాపురంలో, మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం యుటిఎఫ్ సారధ్యంలో బడిబాట ప్రచారజాతా కార్యక్రమాలనునిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన మంచి విద్యను విద్యార్థులకు బోధిస్తున్నామని, ఉచితంగా మధ్యాహ్న భోజనం,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు విద్యార్థులకు అందజేస్తున్నామని, విశాలమైన క్రీడా ప్రాంగణములు, క్రీడా పరికరాలు, మినరల్ వాటర్, ఇంకాఅనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గ్రామాలలో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా విద్యార్థులకు మంచి చదువులు అందిస్తున్నామని, ప్రజలంతా ప్రభుత్వ పాఠశాలలను, సౌకర్యాలను, రాయితీలను ఉపయోగించుకోవాలని వివరించారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, రవీందర్‌రావు,పాండురంగాచారి,మైసయ్య,శ్రీనివాసరావు,సైదులు,అంజి,సైదిరెడ్డి,శ్రీనుతోపాటు అనేక మంది యుటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు ఫౌండేషన్ విత్తనాల పంపిణీ



చింతపల్లి,3జూన్.(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని రైతు వేదికనందు క్వాలిటీ సీడ్ ఏవిరి విలేజ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒక రెవెన్యూ విలేజిలోని ముగ్గురు రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం డా.సుకృతు వ్యవసాయ అధికారులతో కలిసి ఉచితంగా క్వాలిటీ సీడ్ ఫౌండేషన్ విత్తనాలు వరి రకం కెన్ఎం 1638 10కెజిల బ్యాగ్,పెసర రకం ఎంజిజి 385 3కెజిల బ్యాగులను పంపిణీ చేశారు.అనంతరం రైతులకు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రావణకుమారి,వ్యవసాయ విస్తరణ అధికారులు నరసింహ,మధు,మౌనిక, అనంతలక్ష్మి,శ్రీలత,ప్రియాంక,రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గరిడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :



మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ (31) అనే వ్యక్తి హుజూర్‌నగర్ వైపు నుంచి గరిడేపల్లికి మోటార్‌సైకిల్ పై వస్తుండగా రాయినిగూడెం గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో సందీప్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష

కోదాడ, జూన్ 3, ప్రభాతవార్త:



మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోదాడ స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు మంగళవారం హాజరు పరచగా నలుగురికి జైలు శిక్ష. ఒక్కొక్కరికి 2000/ జరిమానా మరొక వ్యక్తికి ..2,000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తుల మద్యం సేవించి వాహనాలు నడుప్రుతున్న ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి ..2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అదేవిధంగా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిని పట్టుకొని కోర్టులో హాజరపరచగా ఇద్దరికీ ..2,000 జరిమానాలతో పాటు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు మరొక వ్యక్తికి ..2,000 జరిమానా విధించినట్టు తెలిపారు.

## రెవెన్యూ సదస్సు



చండూరు రూరల్,3జూన్.(ప్రభాతవార్త):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమాన్ని మంగళవారం తుమ్మలపల్లి,కుమ్మడానిగూడెం రెవెన్యూ గ్రామాలలో తహసీల్దార్ కిరణ్మయి,డిటి నిర్మల ప్రారంభించారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారము సందర్శించి భూ సంబందిత సమస్యలు ఉన్న రైతులు తమ సమస్యలు రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు శుజావుద్దీన్,పల్లె వెంకన్న,మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,మాజీ సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య,మాజీ ఎంపిటిసి ఇరిగి రాజు,ఎఫ్‌ఎస్‌సిఎస్ డైరెక్టర్ కట్ట భిక్షం,తుమ్మలపల్లి దేవస్థానం చైర్మన్ గున్‌రెడ్డి రామలింగారెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి,కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,ఇద్దయ్య, పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, జూన్ 03, ప్రభాతవార్త :



గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసువాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. వట్టిమర్తి, పెద్దకాపర్తి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామాల్లో రైతుల ముంగిటకే అధికారులు వచ్చి భూ సమస్యలను పరిష్కరించేందుకు వస్తారన్నారు. భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదస్సులో పరిష్కారమవుతాయని తెలిపారు. భూములు ఉన్న రైతులు, యజమానులు రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. సదస్సులో పెద్దకాపర్తిలో 46, వట్టిమర్తిలో 41 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ జి. కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయ, ఆర్‌ఐలు అమర్నాథ్ రెడ్డి, జాని షరీఫ్, సర్వేయర్ రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ముత్యాల సైదమ్మ మృతికి ఎమ్మెల్యే వీరేశం ఘన నివాళులు

*కట్టంగూర్, జూన్ 3, ప్రభాతవార్త*



మండలంలోని ఐటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన ముత్యాల సైదమ్మ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. సైదమ్మ మృతికి నివాళులర్పించిన వారిలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, ఐటిపాముల మాజీ ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, ముక్కామల శేఖర్, బొజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్టాంప్ వెండర్లపై చర్యలు తీసుకోవాలి

*చింతపల్లి,3జూన్.ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని స్టాంప్ వెండర్లపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు గాదరి జంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన స్టాంప్ వెండర్లు 100రూపాయల బాండ్ పేపర్ 200 నుండి 250 రూపాయలవరకు ,అదేవిదంగా 50 రూపాయల బాండ్ పేపర్ 120కి,20 రూపాయల బాండ్ 80 రూపాయలకు విక్రయిస్తున్నారని ,దేవరకొండ సబ్‌రిజిస్టర్ దృష్టికి వెళ్లినా చూసీ చూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. బాండ్ పేపర్‌పై రెండింతలు అదనంగా వసూలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.తన భూమి విక్రయ అవసరాలకోసం తహసీల్దార్ కార్యాయం ముందు ఏర్పాటు చేసిన ఒక వెండర్‌ను 100 రూపాయల బాండ్ అడగగా,200 చెప్పాడని,ఎక్కువ ఎందుకు చెల్లించాలని అడుగగా, దేవరకొండ సబ్‌రిజిస్టర్ కార్యాలయంనుండి తాము బాండ్‌లు తెచ్చుకోవాలని,రవాణా ఖర్చు ఉంటుందని,వాటిపై వచ్చే కమీషన్ అందుకు సరిపోదని సమాధానం చెప్పాడన్నారు.బాండ్ పేపర్ వాడకంఅధికం కావడంతో వెండర్లు ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని, కృత్రిమ కొరత చూపుతూ అధిక ధరలకు విక్రయించడం నేరమని,అధికారులు వెండర్ల దుకాణాలపై పర్యవేక్షణ లేనందునే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండపడ్డారు. చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఈ తతంగం అంతా నడుపుతూ దోపిడి చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం ధారుణమన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి బాండ్ పేపర్లు అధిక ధరలకు విక్రయించకుండా బాండ్ పేపర్ల ధరల పట్టికను షాప్ ముందు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సంబందిత అధికారులు ఈ విషయంపై స్పందించాలని,అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియడల రాబోయే రోజుల్లో ధర్నాలకైనా సిద్ధమని ఆయన హెచ్చరించారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**చండూరు,3జూన్.ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలకు ఇబ్బంది కలుగకుండా మూడు నెలల రేషన్ బియ్యం ఒకే సారి పంపిణీ చేయడాన్ని హర్షిస్తూ భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు,రేషన్‌బియ్యం అందుకుంటున్న పేద మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు.కారోనా కాలంనుండి దాదాపు నాలుగేండ్లుగా ఉచితంగా బియ్యం అందిస్తునన మోదీ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలికారు.పేద ప్రజల సంక్షేమం కోసం మోదీ నిరంతరం తపిస్తూ పేదల పక్షపాతి అనిపించుకుంటున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న,అన్నెపర్తి యాదగిరి,రావిరాల శ్రీను,ఇరిగి ఆంజనేయులు,కళ్లెం సురేందర్‌రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి,సోమ శంకర్,పార్టీ ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి,గుండు శ్రీకాంత్‌గౌడ్,పార్టీ కార్యదర్శి బూతరాజు వేణు,కోశాధికారి మంచుకొండ సాగర్,మున్సిపల్ కార్యవర్గ సభ్యులు కారింగు రాజు,బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం,చెరుపల్లి కృష్ణ,ఉచిత బియ్యం లబ్దిదారులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

.... ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత





**మర్రిగూడ,3జూన్.ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఈ నెల 7వ తేదీనుండి 9వ తేదీవరకు నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ బోనాల ఉత్స వాలకు రావాలని కోరుతూ గౌడ సంఘం ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి,నీలకంఠ రమస్వామి దేవాలయ చైర్మన్ రాపోలు యాదగిరికి మంగళవారం ఆహ్వాన పత్రిక అందించారు.శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ వనం ఎల్లమ్మ తల్లి దేవాలయంలో 7వ తేదీ శనివారం ఉదయం గణపతి పూజ,పుణ్యాహవచనం,మండప పూజ, కలశపూజ,మూల విగ్రహాలకు రుద్రాభిషకం,నవగ్రహ అలంకరణ, పూర్ణాహుతి, పంచసూక్త హోమం,రుద్రహోమం,శిఖర కలశ ప్రతిష్ట పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,అదేవిదంగా అన్నప్రసాద వితరణ,స్వామివారికి పంచామృతాభిషేకం, అలంకరణ,బోనాల శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,కుక్కడపు ముత్యాలు గౌడ్,కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు పులిమామిడి నర్సింహారెడ్డి,మాదగోని మహేష్‌గౌడ్,సిలివేరు యాదయ్య,గ్యార వెంకటేష్,యరగండ్లపల్లి గౌడసంఘం నాయకులు కుక్కడపు వెంకటరమణ గౌడ్,జమ్ముల వెంకటేష్‌గౌడ్,కుక్కడపు అంజయ్యగౌడ్,ఐతగోని శ్రీరాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.


## రెవెన్యూ సదస్సులో 173 ధరఖాస్తుల స్వీకరణ

*మర్రిగూడ,3జూన్.ప్రభాతవార్త:*

మండలంలోని బట్లపల్లి,సారంపేట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా సంబందిత అధికారులు బాధితులనుండి 173 ధరఖాస్తులు స్వీకరించినట్లు మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మంగళవారం తెలిపారు.సారంపేట నుండి 141,బట్లపెల్లినుండి 32 ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.అలాగే 60 ధరఖాస్తులు ప్రభుత్వ భూమికి సంబందించినవిగా పేర్కొనబడినట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బిజెపి మండలాధ్యక్షుడుగా భూతరాజు భరత్‌కుమార్

*కొండమల్లేపల్లి,3జూన్.ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా భూతరాజు భరత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తనమీద నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియ మించినందుకు పార్టీకోసం మరింత కష్టపడి పని చేసి మండలంలో పార్టీని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసకెళ్లి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో సాధించి కొండమల్లేపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగరవేసేలా కృషి చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు సాంబ శివగౌడ్‌లతోపాటు రాష్ట్ర నాయకులుకు ,మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.




## కమ్యూనిస్టు నాయకురాలు పిచ్చమ్మకు ఘన నివాళులు

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*



కడవరకు కమ్యూనిస్టు అభిమానిగా పని చేసిన మాదరబోయిన పిచ్చమ్మను సిపిఎం నాయకులు మరువలేరని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం పిచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహా, చిర్రబోయిన గట్టయ్య,రుద్రారపు పెద్దులు,లోడె విష్ణుమూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తడి పోడి చెత్త పై ప్రజలకు అవగాహన

*చిట్యాల, జూన్ 3, ప్రభాతవార్త*



వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో శానిటేషన్ పనులను నిర్వహించారు. పెద్ద పెద్ద మురికి కాలువలలోని వ్యర్థాలను తొలగించారు. తడి పొడి చెత్త లపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా నోటీసులు జారీ చేశారు.

## బి ఆర్ ఎస్ గుండాల దాడి అమానుషం

అన్నెబోయిన సుధాకర్



**శాలిగౌరారం, ప్రభాతవార్త . జూన్ 3** కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలపై బి ఆర్ ఎస్ గుండాలు దాడి చేయటం అమానుషమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాలిగౌరారం మండలం బైరవని బండ గ్రామంలో కాంగ్రెస్ పట్టిచ్చిందిన పులిచెర్ల వెంకన్న, శంకరయ్యలపై బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది గుండాలు అకారణంగా దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. తన సొంత పొలంలో పనిచేస్తున్న వెంకన్న శంకరయ్యలపై అకారణంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు గుండాలు ముకుమ్మడిగా వచ్చి విచక్షణ రహితంగా దాడి చేయడం దారుణం అన్నారు. వెంకన్న శంకరయ్యలపై హత్యాయత్నానికి కల్పన ఆ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు వీరిపై దాడికి పాల్పడ్డారని దీనికి సంబంధించి నాలుగు కేసులు కూడా నమోదు చేశారని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు పూర్తి విచారణ చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, మాజీ సర్పంచ్ లు దండ రేణుక, అశోక్ రెడ్డి, అల్లి సైదులు, నరిగే శంబయ్య, జిల్లా నాయకులు నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ దానయ్య, మండల నాయకులు కడారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు మూడేళ్లలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. ఏ. జానయ్య

*నల్గొండ .ప్రతినిధి. ప్రభాతవార్త జూన్ 3*

రానున్న రెండు, మూడేళ్ళలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ ఏ .జానయ్య తెలిపారు. ఇందుకుగాను 430 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలను రూపొందించి వాటిని రాష్ట్రంలోని 11 వేల రెవెన్యూ గ్రామాలలోని 40 వేల మంది రైతులకు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. "నాణ్యమైన విత్తనం రైతు నేస్తం" పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొం దించిన ఫౌండేషన్ సీడ్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఇతర ప్రజాప్రతినిధుల ద్వారా 300 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం నుండి రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల ద్వారా రెవెన్యూ గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు రైతుల చొప్పున ఈ ఫౌండేషన్ సీడ్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన విత్తనాలను ఎంపిక చేసిన రైతులు ఈ సంవత్సరం వాటిని వినియోగించి మంచి పంటలు పండిస్తే వచ్చే సీజన్ కు వారు ఆ విత్తనాన్ని వినియోగించుకోవడంతో పాటు, ఇతర రైతులకు ఇదే విత్తనాన్ని సరఫరా చేస్తే విత్తనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రానున్న సీజన్లో మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. నాణ్యమైన విత్తనం రైతు నేస్తం" పేరుమీద మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కు ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి రైతు వేదికలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే తిరిగి దానిని ఇతర రైతులకు ఇవ్వడం ద్వారా రానున్న రెండు, మూడు ఏళ్లలో రాష్ట్రంలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించిన వారమవుతామని అన్నారు. ఈ సంవత్సరం తొలకరి ముందే ప్రారంభమైనందున కొన్ని గ్రామాలలో నకిలీ విత్తన కంపెనీలు విత్తనాల పేరిట రైతులను మోసం చేసేందుకు సిద్ధమయ్యాయని, నకిలీల బెడద లేకుండా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన రిజిస్టర్డ్ విత్తనాలనే వాడాలని ఆయన కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సీడ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,





ఒకవేళ విత్తన వినియోగంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల దృష్టి తీసుకురావాలని కోరారు. యాసంగిలో వరికి బదులుగా పప్పు ధాన్యాలు పండించాలని ,దాని ద్వారా దీర్ఘకాలంలో నేల సారవంతంగా ఉండటమే కాకుండా, మంచి గిట్టుబాటు ధరలు వచ్చేందుకు, రైతుకు లాభదాయకంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ...** నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విత్తనాలను రూపొందించి వాటిని రైతులకు పంపిణీ చేయడం ద్వారా తిరిగి రైతులు అదే విత్తనాలను ఉపయోగించి నాణ్యమైన పంటలు పండించుకు నేందుకు చేపట్టిన విత్తన పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న 564 రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు చొప్పున రైతులకు ఇన్పుట్ సీడ్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 లక్షల ఎకరాలలో వ్యవసాయ సాగుకు ఆవకాశం ఉందని, అనేకమంది రైతులు వివిధ విత్తనాల కొనుగోలు సందర్భంగా నకిలీ విత్తనాల బారిన పడి మోసపోతున్నారని, అలా కాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన విత్తనాన్ని వాడటం వల్ల పురుగుల బెడద ఎక్కువగా ఉండి నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల రైతులు రిజిస్టర్ సీడ్ నే వాడాలని ,ఒకే విత్తనం కాకుండా వివిధ రకాల విత్తనాలు వాడాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో వరితోపాటు, పత్తి, పప్పు ఎక్కువగా సాగు చేస్తున్నారని, వరికి సంబంధించి విత్తనానికి ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా మన రైతులే సరైన వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నారని, ఆ విత్తనాలు వాడడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని, నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండొచ్చని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1600 మంది రైతులకు అన్ని రెవెన్యూ గ్రామాలలో ఇన్పుట్ సీడ్ ను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన కనగల్ రైతు పల్లేటి రాంరెడ్డి మాట్లాడుతూ రెండవ పంటలో తప్పనిసరిగా పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసే విధంగా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మరో రైతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పప్పుధాన్యాలను ప్రోత్సహించడంతో పాటు, విత్తనాలు సరఫరా చేయాలని, ఈ ప్రాంతంలో కందులకు ఎక్కువగా డిమాండ్ ఉందని, కంది విత్తనాలను పంపిణీ చేస్తే రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, సంచాలకులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మేలైన విత్తనం ఎంపిక,వాటి ప్రయోజనాలు, వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలు, పురుగు మందుల వాడకం తగ్గింపు తదితర అంశాలపై రైతులకు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తో కలిసి రైతులకు వరి ఫౌండేషన్ సీడ్ ను పంపిణీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి ,డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నిర్మాణంలో ఉన్న ఎమ్మార్సీ భవనం, భవిత కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు వంటి ముఖ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్లను ఆదేశించారు.కాగా ప్రాథమిక పాఠశాలలో సుమారు 7.8 లక్షల రూపాయల వ్యయంతో తో ఒక హాలు, సిడబ్ల్యూఎస్ టాయిలెట్లనిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే.అనంతరం జిల్లా కలెక్టర్ అనిశెట్టి దుప్పలపల్లి లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి భూముల సమస్యల పరిష్కారానికై స్వీకరిస్తున్న దరఖాస్తులు, సమస్యలు, తదితర అంశాలను పరిశీలించారు .రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పరుశురామ్, తదితరులు ఉన్నారు

# రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

*కట్టంగూర్, జూన్ 3, ప్రభాతవార్త*

రైతు సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని కట్టంగూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ ఫ్రాంక్లిన్ ఆల్బర్ట్ పేర్కొన్నారు. మండలంలోని పరడ గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపూర్ ఆవాసంలో, మల్లారం గ్రామపంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లోవున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం 2025 ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ



రెవెన్యూ సదస్సులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు, ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా 30 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్, జూన్ 3, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలను గ్రామస్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని కలిమెర ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నర్రా సరళ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించా లని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇంగ్లీష్ బోధనతోపాటు ఉచితదుస్తులు, మధ్యాహ్న భోజనము, ఉచిత పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తుంద న్నారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయు లు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కత్తుల అయ్యన్న, మాజీ వార్డు సభ్యులు ఏరు చంద్రయ్య, పాఠశాల కమిటీ సభ్యులు గోలి సాహితీ, ఆనంద్, రేణుక తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ లో మోడల్ కళాశాల విద్యార్థికి ర్యాంకు

*డిండి, జూన్ 3, ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా డిండి మండలం స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థి వడ్త్యా కిరణ్ కు జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటి ప్రవేశ పరీక్ష జేఈఈ అడ్వాన్స్ లో ఆయన ఎస్టి క్యాటగిరిలో 105 వ ర్యాంక్ సాధించాడు. జనరల్ ర్యాంక్ 14183 కార్పొరేట్ కళాశాల విద్యార్థులకు కూడా హస్యసాధ్యమైన ర్యాంకును ఒక ఆదర్శ ప్రభుత్వ కళాశాల విద్యార్థి సాధించాడు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ ను ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# భూ సమస్య శాశ్వత పరిస్కారం కోసం భూ భారతి చట్టం

## తహసీల్దార్ కృష్ణయ్య

**నిడమానూరుం ప్రభాతవార్త జూన్ 3**



నిడమనూరు మండలం బుక్కమంతలపాడు గ్రామంలో మంగళవారం భూభారతి చట్టం రెవిన్యూ సదస్సును నిర్వహించినట్లు ఈ సదస్సు ద్వారా గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని దరఖాస్తులు చేసుకున్నారని ఈ సందర్భంగా తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూమి యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు ఈరోజు నుండి . 20వ తారీకు వరకు మండలంలో గ్రామ గ్రామాన రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు రైతులందరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సందీప్, రాజిరెడ్డి, అనిల్, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే భూ భారతి రెవెన్యూ సదస్సు లక్ష్యం

అనంతగిరి జూన్ 03 ప్రభాత వార్త : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ హిమబిందు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు ప్రారంబించారు. దీనిలో భాగంగా రైతుల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు



మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సి న సేవలను అందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామా, పిఒపి, భూ విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, ఆర్ ఐ వెంకట్ నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరావు, బుర్ర నర్సి రెడ్డి, నాగుల్ మీరా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల కల నెరవేరింది: ప్రభుత్వ విప్

తుర్కపల్లి, జూన్ 3 ప్రభాత వార్త ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం 30 ఏళ్ల కల నెరవేరిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ 6వ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి సుమారు 1500 కోట్ల తో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా వెనుకబడిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సోనియా గాంధీ అప్పగిస్తే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. గంధ మల్ల 1.4 టీఎంసీల కోసం సుమారు 700 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి, మండలంలో ఎస్సీ ఎస్టీలు అధికంగా ఉన్నారని



అందుకోసం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవరానికి, యాదగిరిగుట్టలో 25 కోట్లతో వేద పాఠశాల, కొత్తగా ఏర్పడిన మోటకొండూరు మండలంలో మూడు ప్రభుత్వ భవనాలకు 15 కోట్లతో, కొలనుపాక కాల్వపల్లి బ్రిడ్జిల నిర్మాణానికి 15 కోట్లతో, యాదగిరిగుట్ట ప్రాంతంలో 20 ఎకరాల్లో 170 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు, 10 కోట్లతో గోదాముల నిర్మాణానికి సుమారు 1500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్చిస్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్



మెంబర్ డొంకెన్ వెంకటేష్,, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బహిరంగ సభ స్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ 6వ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలిని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణ పనులను, లైటింగ్ సిస్టమును, హెలిపాడ్ ప్రాంతాన్ని, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ,డిపిఓ సునంద, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గుట్టపై జరుగుతున్న దొంగతనాలపై విజిలెన్స్ కమిటి తో విచారణ జరిపించాలి

## అఖిలపక్ష పార్టీల డిమాండ్..

యాదగిరిగుట్ట జూన్ 3 ప్రభాతవార్త: యాదగిరిగుట్టపై ఇటీవల జరిగిన దొంగతనం పై పూర్తిస్థాయి సమగ్ర విచారణ కోసం ఐపీఎస్ స్థాయి అధికారితో విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరపాలని యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున స్థానిక లక్ష్మి నర్సింహా ఫంక్షన్ హాల్ లో సిపిఎం ఆధ్వర్యంలో అఖిల పక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం , సిపిఐ, సిపిఐ (యంఎల్) ,టిడిపి పార్టీల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం టిడిపి నియోజవర్గ కన్వీనర్ రేగు బాలనర్సయ్య, సిపిఐ (యంఎల్) జిల్లా నాయకులు బేజాడి కుమార్ , సిపిఐ మండల కార్యదర్శి కళ్ళేపల్లి మహేందర్ , సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ లో పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్టపై ఈ మధ్యకాలంలో జరిగిన చింతపండు



దొంగతనంపై ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను సస్పెండ్ చేసి అసలు దొంగలను రక్షించారని పూర్తిస్థాయిలో గుట్టపై జరుగుతున్న ఘటనలపై విచారణ కోసం ఐఎఎస్ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చింత పండుకే రక్షణ లేనప్పుడు కోట్లాది రూపాయలతో నిర్మించిన బంగారపు గోపురానికి రక్షణ ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెల్లవారు జమున రెండు గంటలకు కార్ పై రావడం , వంట రూముతాళం చెవి అవుట్ సోర్సింగ్ వల్ల వద్ద ఉండడం పై అధికారుల అస్తం ఉన్నది అనేది జగమెరిగిన సత్యమని అందుకే పూర్తి స్థాయిలో విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు. కింది స్థాయి సిబ్బందితో వేసిన ఫైవ్ మెన్ కమిటి అనేది ఏమీ పనిచేయదని ముందే ఫలితం అంచనా వేయవచ్చు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించే యాదగిరిగుట్ట కు ఐఎఎస్ అధికారిని పూర్తిస్థాయిలో నియమిం చాలని ఇంచార్జిల పాలన సరైంది కాదని తెలియజేశారు. జూన్ 06 న అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆలయ ఈఓ కి వినతిపత్రం ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమా వేశం తీర్మానించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించగా టిడిపి మండల అధ్యక్షులు మచ్చ నర్సింహ ,నాయకులు చుంచు రాములు, సుబ్బూరు పర్వతాలు , శ్రీనివాస్ గౌడ్

## విద్యార్థుల నమోదు పెంపునకు ప్రచార జాత




నడిగూడెం, జూన్ 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు గాను మంగళవారం నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రైవేటు మోజులో పడి అధిక ఫీజులు చెల్లిస్తూ అప్పుల పాలు కావద్దు అని అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ యూకేజీ క్లాస్ లను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, పాండురంగ చారి, మండల అధ్యక్షుడు బాబు, శ్రీనివాసరావు, సైదిరెడ్డి, శ్రీను, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం





రాజాపేట, జూన్ 3 ప్రభాతవార్త వేలాది భక్తజనులు వీక్షిస్తుండగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం మంగళవారం భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా జరిగింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్ర సన్నిధిలోని రఘునాథపురం గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 11 వ వార్షిక బ్రహ్మోత్సవాల కన్నుల పండుగగా జరిగింది. ప్రత్యేక మంటపాన్ని అందంగా పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు. గ్రామ భక్తజనులతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఇతర జిల్లాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్లకాటి బాబురావు ఆధ్వర్యంలో నిర్వాహకులు ఉదయం ప్రబంధ సేవా కాలం, అనంతరం శాంతి పాఠం, వేద విన్నపాలు, బాల భోగం కార్యక్రమాల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల పరిణయ మహోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు., భక్తజనులకు తీర్థ ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ముక్కోటి దేవతలు కళ్యాణ తంతును తిలకించి ఆశీర్వదించినట్లుగా కార్యక్రమం అద్భుతంగా జరిగింది. భక్తజనులందరికి మహా అన్నప్రసాద వితరణ లోక పాండు దేవిక దంపతులు నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహా విష్ణు సహస్ర పారాయణ, మూలమంత్ర హోమం ఆరగింపు తీర్థ ప్రసాద గోష్టి జరిగింది రాత్రి 7 గంటలకు దివ్య విమాన రథోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. శ్రీ స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై అధిష్టింపజేసి పురవీధులలో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలక భక్తులు భజనలు చేస్తూ నృత్యాలతో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు చెప్పారు.

## మండల బిజెపి కార్యవర్గం

నడిగూడెం, జూన్ 3, ప్రభాతవార్త: మండల బిజెపి కార్యవర్గాన్ని నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా రౌతు కళ్యాణ్, కేశగాని పాపయ్య, మండల ఉపాధ్యక్షులుగా మూల బిక్షం రెడ్డి, మామిడి రామకృష్ణ, నూక పొంగు గురవయ్య, బండారు శోభారాణి లను నియమించారు. కార్యదర్శులు గా బండారు రవి, నందిగామ బిక్షపతి, మొగలగాని వీరన్న గౌడ్, మేకల గౌరమ్మ లను కోశాధికారిగా రాజుల వినోద్ తోపాటు మరో 45 మంది మండల కమిటీ సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తామని నూతన కమిటీ సభ్యులు అన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాను చాటుతామన్నారు. వారి నియామకం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు.

# పారదర్శకంగా రెవిన్యూ సదస్సుల నిర్వహణ

**-రెవిన్యూ సదస్సులతోనే రైతుల సమస్యల పరిష్కారం**

**-మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్**

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి(ఆర్ఓఆర్-2025) చట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుండినిర్వహిస్తున్న రెవిన్యూ సమస్యలను పారదర్శకంగా నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కారించాలనిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా మంగళవారం మిర్యాలగూడమండలం తుంగపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన సదస్సుల నిర్వహణలో అధికారులు చేసిన ఏర్పాట్లు, దరఖాస్తుల స్వీకరణ, తదితరములను పరిశీలించిరైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ24 రెవిన్యూ గ్రామాల్లో ఈనెల 19 వరకు నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొనిభూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్(ఎన్నికలు) ప్రవీణ్కుమార్,ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బెదుతూరి వెంకట్రెడ్డి, సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్రెడ్డి,మాజీ ఎంపిటిసి అరుణబలరామ్నాయక్, మాజీ సర్పంచ్ మచ్చా నాసమ్మ, గ్రామకార్యదర్శి కట్టా మాధవరెడ్డి, నమచ్చా వెంకన్న తదితరులు పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు



సద్వినియోగం చేసుకోవాలి: నాయబ్ తహశీల్దార్ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి(ఆర్ఓఆర్-2025) చట్టం అమలులో భాగంగా ఈనెల 3 నుండి నిర్వహిస్తున్న రెవిన్యూ సమస్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనిమిర్యాలగూడ నాయబ్ తహశీల్దార్ రజనీకాంత్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో నిర్వహించినరెవిన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్డెస్క్ల ఏర్పాటుతోపాటు, దరఖాస్తుల జారీ, దరఖాస్తులను స్వీకరించడం, రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి ఎలాంటిఅసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, గ్రామకార్యదర్శి కోడిరెక్క శైలజా, కాంగ్రెస్ నాయకులు గుండు నరేందర్గౌడ్తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## బాపూజీనగర్లో పారిశుద్ధ్య చర్యలు

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ఉమ్మడి బాపూజీనగర్కాలనీలో మంగళవారం మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ల అధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది చేత డ్రైనేజీ కాలువలో పేరుకపోయిన వ్యర్థాలను తొలగించి మురుగు నీరు రోడ్లపైకి పారకుండా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున మురుగు నీరు నిల్వ లేకుండాపారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసిన నాయకులకు, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు అత్యుత్తమ పురస్కారం

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రతిభకు పేదరికం అడ్డంకి కాదని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో నిరూపించారు చిచ్చర పిడుగు ఝాన్సీ. మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో ఉంటూ ఆల్వా ఉన్నత పాఠశాలలో చదువుతూ పాఠశాల యాజమాన్యం ఫాతి మున్నీసా బేగం ప్రోత్సాహంతో ప్రత్యేకమైన కార్యాచరణతో రూపొందించిన ప్రణాళికతో 10 పరీక్షలకు సన్నద్ధమై 552/600 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన ఆమెను మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ వసతి గృహాల సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పదివేల రూపాయల నగదు పురస్కారాన్ని సొసైటీ కమిషనర్ బాల మాయాదేవి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈ శ్రీధర్ చేతుల మీదుగా అందుకున్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పురస్కారాలు 20242025 కార్యక్రమంలో ఆమెకు నగదు బహుమతి అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎంఏ సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి ఎం సునీతతో కలిసి మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి



చెందిన తౌడోజు ఝాన్సీ చిన్ననాటి నుండి చదువులో చురుకుగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో ప ది పరీక్షలకు సన్నద్ధమై రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఆమె స్ఫూర్తితో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రకటించిన పాలిసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించారని, ఆమెను అన్ని విధాలుగా తాము ప్రోత్సహించి ఉన్నత విద్యకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆమె స్ఫూర్తితో విద్యార్థులు పక్కా ప్రణాళికతో, నిర్దిష్టమైన కార్యాచరణం చుకొని అందుకనుగుణంగా పని చేయాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు.

## ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

*మాడుగులపల్లి, జూన్ 03ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ, బీజేపీ మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం ఏర్పడిన నాటి నుండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, మండల కేంద్రంలో కనీసం ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడం వలన, ప్రజలు,చిన్న పిల్లలు, ఆధార్ నమోదు కొరకు, మిర్యాలగూడ , నల్లగొండ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, మండల కేంద్రం లో, ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు, అధికారులు చొరవ చూపాలని, పిల్లలకు ఆధార్ నమోదు చేయాలన్న, ఎటు 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని, కావున అధికారులు, మండల కేంద్రం లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు కు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ ఓ ఆర్ 25 ) చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో నే భూ సమస్యలు పరిష్కారమని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలపై అధిక సంఖ్యలో దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 16 రెవెన్యూ గ్రామాలలో ఈనెల 3 నుండి 16వరకు తనతో పాటు, నాయబ్ తహసీల్దార్ శ్రీదేవి ల నిర్వహిస్తున్న ఆధ్వర్యంలోని అధికారుల బృందం రైతుల నుండి దరఖాస్తులు స్వీక రి స్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్ప్ డెస్క్ ల ఏర్పాటుతోపాటు, దరఖాస్తుల జారీ, దరఖాస్తులను పూరించడం, రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు అధికారులకు సహకరించి సదస్సులలో తమ సమస్యలను నిర్దేశిత




నమూనాలో పూరించి అధికారులకు అందజేయాలన్నారు. అంజనపల్లి రెవెన్యూ సదస్సు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ అవి రేండ్ల వీరయ్య, మాజీ ఎంపీటీసీ గజ్జె ల నారాయణమ్మ లు ప్రారంభించారు. పలు రకాల భూ సమస్యలపై (570 ) దరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, ఫాక్స్ వైస్ చైర్మన్ గుండె పోయిన వెంకన్న యాదవ్, వెంకటేశ్వర్లు ఆర్ ఐ గుండెబోయిన సైదులు యాదవ్, జి.సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది కోడి రెక్క సంపత్, ముత్యమమ్మ, రమేష్, అనిత, లక్ష్మి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న రైతులు

*మాడుగులపల్లి, జూన్ 03ప్రభాతవార్త*




మండలం లో మొదటి రోజు ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు, మండలం లోని, అభంగా పురం, పాముల పాడు గ్రామాలలో, తహసీల్దార్ ఎస్ సురేష్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కత్తుల సైదులు పాల్గొని ప్రారంభించారు. మొదటి రోజు అభంగ పురం గ్రామంలో 47 దరఖాస్తు లు వచ్చినట్లు, పాముల పాడు గ్రామం లో, 70 దరఖాస్తు లు వచ్చినట్లు, వీటన్నింత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని రైతులకు అధికారులు తెలియ చేశారు.కార్యక్రమం లో గిర్దావర్ రేణుక, ఇంచార్జి ఆర్ ఐ నాగయ్య, చంద్ర మోళి మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు జూన్ 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టిరాజకుమార్,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్టూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్ కు మారాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు భూభారతి తో సత్వరమే పరిష్కరిస్తాం

**హుజూర్‌నగర్ రూరల్, జూన్ 3, ప్రభాతవార్త:**



భూభారతి తో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను గ్రామాల్లోనే సదస్సులు నిర్వహించి సులువుగా పరిష్కరించవచ్చని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం వేపలసింగారం లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో తహశీల్దార్ మందడి నాగార్జునరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో దశల వారీగా ఈనెల 20వ తారీకు వరకు భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహించి ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను సమస్యలు సత్వరమే పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. పాస్‌బుక్ లో సర్వేనెంబరు తప్పుగా నమోదైన, పాస్‌బుక్ ప్రకారం ఉండవలసిన దాని కన్నా ఎక్కువ, తక్కువ భూమి ఉన్నా, గతంలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ అయ్యి ఆన్లైన్ లో వివరాలు కనిపించకుండా ఉన్న టెక్నికల్ సమస్యలు, పూర్వీకుల భూమి సాగు చేస్తూ వారసులకు పోతి అవకుండా అడ్డుగా ఉన్న టెక్నికల్ సమస్యలు భూభారతి లో పరిస్కరించవచ్చు అన్నారు. పట్టాదారు పాసుపుస్తకం లో భూయజమాని పేరు, సంబంధీకుల పేర్లు కులం తప్పుగా నమోదైనా సరి చేయవచ్చున్నారు. సాదా కాగితాలపై రాసుకొని కొనుగోలు చేసిన భూములకు సంబంధించి 2020 అక్టోబర్, డిసెంబర్ నాటికి క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న, చేసుకోవాల్సి ఉన్న వారి భూసమస్యలు, ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ పట్టాలేని వారి సమస్యలు పరిష్కారం చేయడానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహాసిల్దార్ తెలిపారు. రైతులు తమ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను కార్యాలయంలో ఆన్లైన్ చేసి ఆగస్టు 15 లోపు పరిష్కరించనున్నామని చెప్పారు. వివిధ సమస్యల్లో ఉన్న భూవివాదాలపై 48 దరఖాస్తులు అందినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. గతంలో ఉన్న దరణి లో కొన్ని సమస్యలు పరిష్కరించడానికి ఆర్డిఓ లకు కూడా అవకాశం లేదని, భూభారతి ద్వారా ఆర్డిఓ లకు తప్పులను సరిచేసే అధికారం కల్పించారని వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ గాలి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ సుందరి మట్టయ్య, జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్, నాగమ్మ, విజయలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ వీరబాబు, లింగయ్య, విజేతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రెవిన్యూ, గ్రామ పంచాయతి సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలలోనే ఉచితంగా మెరుగైన విద్య



**నేరేడుచర్ల జూన్ 3 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలలోనే ఉచితంగా మెరుగైన, నాణ్యమైన విద్య లభిస్తుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్. శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల లో మన పిల్లల్ని మన ఊరి బడిలోనే చేర్పిద్దాం అనే నినాదంతో చేపట్టిన ప్రచారజాతాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ విద్యా హక్కుచట్టం కారణంగా మధ్యాహ్నం భోజనం, ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేదని, ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, అహ్లాద కరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో రూపుదిద్దు కుంటున్నాయని వివరించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలని చదివించాలని సూచించారు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనంతో పాటు పిల్లలకు ఉదయం అల్పాహారం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల అధ్యక్ష కార్యద ర్శులు ఆర్ శ్రీనయ్య. బి అక్కయ్య బాబుగరిడేపల్లి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బి నాగేశ్వరరావు జి. వెంకట్ రెడ్డి, పాలకవీడు శాఖఅధ్యక్ష, కార్యదర్శులు పివెంకటేశ్వర్లు. ఎల్ విశేఖర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య. ఆర్ రవీందర్ రెడ్డి నాగండ్ల నరసింహారావు. టి రాఘవరెడ్డి, ఎంయాదగిరిబి, వెంకట నరసయ్యకె వెంకటేశ్వరరావు, ఎండిరషీద్ ఖాన్, వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాసరావు, జి. రామారావు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డ్ యూత్ అధ్యక్షుడి నియామకం



**హుజూర్‌నగర్ టౌన్, జూన్ 2, ప్రభాతవార్త:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణం 2వ వార్డు యూత్ అధ్యక్షుడిగా వేముల అఖిల్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు మంగళవారం నియామక పత్రం అందజేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ప్రభుత్వ పథకాలు సాధించే పోరాటంలో వారు కీలకమైన పాత్ర పోషించాలన్నా రు. బీసీలకు స్థానిక ఎన్నిక ల్లో, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం ఇవ్వాలనిశాసనసభలో ఆమోదం తెలిపి న బిల్లును కేంద్రప్రభుత్వం కూడా వెంటనే ఆమోదం తెలపాలని కోరారు. బీసీలకు దామాషా ప్రాతిపదికన అని రంగా ల్లో హక్కులు అవకాశాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి చిలకరాజు అజయ్ కుమార్, వార్డు ఇన్చార్జులు, బండి నాగేశ్వరరావు, యుగంధర్ ఆచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి హనుమాచారి, వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, వెంకటరత్నం, క్రాంతి కుమార్, బ్రహ్మాచారి, వై లింగరాజు, వెంకటరమణ, రాగి రాజశేఖర్, కర్నే కృష్ణ, రావి నూతల ఇందిర, కొట్టు శేఖర్, ఒరుగంటి మధు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ రెఫరీగా కొంపెల్లి వీరస్వామి

**గరిడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :**



నేషనల్ బీచ్ కబడ్డీ రెఫరీగా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మచిలీపట్నం బీచ్‌లో ఈ నెల ఐదు నుంచి 8 వరకు నిర్వహించి 12వ జాతీయస్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో టెక్నికల్ అఫీషియల్ (అంపైర్) గా వీరస్వామి ఎన్నికైనట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని రెఫరీగా ఎంపికైన వీరస్వామి తెలిపారు. గతంలో 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో కూడా తాను రెఫరీగా పనిచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ సి బి ఎస్ సి నాచారంలో కబడ్డీ కోచ్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరస్వామి ఎంపికపై గ్రామస్తులు, కబడ్డీ క్రీడ అభిమానులు, హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి రిటైర్మెంట్ వయసు పెంపుపట్ల హర్షం



**హుజూర్‌నగర్ టౌన్, జూన్ 2, ప్రభాతవార్త:**

అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ల రిటైర్మెంట్ వయస్సు 60నుంచి 65 సంవత్సరాలకు పెంచడం తోపాటు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ లక్ష నుంచి రెండు లక్షలు గా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన సందర్భంగా ఐ ఎన్ టి యు సి అనుబంధ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, దనసరి సీతక్క ల చిత్రపటాలకు మంగళ వారం పాలాభిషేకం నిర్వహించారు, ప్రభుత్వ నిర్ణయం అంగన్వాడి, హెల్పర్స్ ల కుటుంబాల్లో వెలుగులు నింపిందని సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గౌడ్, బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. సామాజిక కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానేసాధ్యమని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ స్వీట్లు పంచి పెట్టారు. ఈకార్యక్రమం యూనియన్ అధ్యక్షురాలు డి. శాంత రాజ్యం. మేళ్లచెరువు ముక్కంటి, ఎ చలికంటి జానయ్య, మద్దం నాగేందర్, రాము లమ్మ కె. సునిత కుమారి. ఎన్ సుధా రాణి, రీ. కళ్యాణి, సుజాత, రేణుక, అక్కమ్మ, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధం

**నేరేడుచర్లజూన్ 3 ప్రభాతవార్త :**



చిల్లేపల్లి గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మాతంగి రాముకు చెందిన సుమారు 50 వేల రూపాయల విలువగల గడ్డివాము దగ్ధం అయ్యింది. బాధితుడి కథనం ప్రకారం ఇంటి పక్కనే గడ్డివాము ఏర్పాటు చేసుకున్నామని, ఊహించకుండా ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందడంతో ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పినట్లు తెలిపారు.

## కాలవ పై వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన



**హుజూర్‌నగర్ రూరల్, జూన్ 3, ప్రభాతవార్త:**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో బూరుగడ్డ గ్రామంలోని అన్నీ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు మాజీ సర్పంచ్ హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ దేశ్ముఖ్ తెలిపారు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ, యాదవ బజారులో పంటపొలాలకు నీరు వెళ్ళే ఆర్ 8 ఇరిగేషన్ కాలువ ప్రమాదకరంగా ఉండటంతో అనేక ప్రమాదాలు జరిగాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళినట్లు ఆయన చెప్పారు. మంత్రి ఆదేశాల మేరకు సైడ్‌వాల్స్, వంతెన నిర్మాణానికి ఇరిగేషన్ డిఇ భిక్షంతో కలిసి బ్రిడ్జి, సైడ్‌వాల్స్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. స్థల పరిశీలనలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, ఏఈలు, వర్క్ఇన్స్పెక్టర్లు ఉన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక లాభాలు

**గరిడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :**

నాణ్యమైన విత్తనాలతో పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని నల్గొండ ఏరువాక కేంద్రం జిల్లా శాస్త్రవేత్త రాజా మధు శేఖర్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం యొక్క ప్రాముఖ్యత, యూనివర్సిటీ నుంచి విడుదల చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించడం ద్వారా కలిగే లాభాలను ఆయన రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించడం ద్వారా అనేక లాభాలు ఉంటాయని మంచి విత్తనం వాడినప్పుడు పది నుంచి 15 శాతం దిగుబడులు పెంచుకోవచ్చు అన్నారు. ఈ విత్తనాన్ని రైతులు సాగు చేసిన అనంతరం



పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరలకు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలి: ప్రభుత్వం విప్

మోటకొండూర్ జూన్ 3 (ప్రభాతవా ర్త)

తుర్కపల్లి మండల పరిధిలోని తిర్మల పురం గ్రామంలో ఈ నెల 6 న జరిగే ముఖ్య మంత్రి ఎనముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యక ర్తలు, ప్రజలు భారీగా కదలిరా వాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్యెల్లల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ కోసం సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజక వర్గ అభివృద్ధికి వేల కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్యెల్లల



సంజీవరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా య్యెల్లల సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాపాడుకున్నానని,ఇప్పటికి ఎప్పటికీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. అనంతరం య్యెల్లల సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య చేతుల మీదుగా మహిళా కార్యకర్తలకు చీరల పంపిణీ చేశారు అనంతరం మండల కేంద్రంలో భూమండ్ల అశోక్ ఇంట్లో రేణుక ఎల్లమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరం యాదగిరి గౌడ్ ,నెమ్మాని సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, వంగపల్లి మహేందర్, ప్రతికంఠం గౌతమ్ రాజు, వంగాల మల్లేష్ గౌడ్, వంగపల్లి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ ,బోట్ల కవిత, పచ్చిమట్ల మాధవి, మండలంలోని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండలంలో ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సులు

రాజాపేట, జూన్ 3 (ప్రభాతవార్త)

రాజపేట మండలంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. మండలంలోని లక్ష్మక్కపల్లి, కాల్వపల్లి గ్రామాలలో మొదటి రోజు సదస్సులు ప్రారంభం కాగా లక్ష్మక్కపల్లి లో తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాల్వపల్లి గ్రామంలో నాయబ్ తహసీల్దార్ శేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం



వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించగా రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేశారు. దరఖాస్తుల ఫారాలు అందించేందుకు, రైతులకు సహాయం చేసేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఫారాలు నింపేందుకు రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేశారు దరఖాస్తు ఫారాలను తీసుకున్న తర్వాత రసీదును అందజేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులు భూమి సమస్యల వివరాలు పేరుతో రెండు పేజీల దరఖాస్తు ఫారం రైతులకు అందించగా అవసరమైన జిరాక్స్ కాగితాలు జత చేసి దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి రెవెన్యూ సదస్సులో అందజేశారు. ముందు రోజు ఆయా గ్రామాలలో డప్పు చాటింపు చేయించారు.

## పంట అవసరాలకు సరిపడా పెట్టుబడులను ప్రభుత్వమే అందించాలి

### నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుమందులను అరికట్టాలి.

రాజాపేట జూన్ 3 (ప్రభాతవార్త)

తొలకరి వ్యవసాయం 15 రోజుల ముందే ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు రైతాంగానికి విత్తనాలు ఎరువులను సరఫరా చేయడం,సకాలంలో పంట రుణాలను ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సరిపడా అందజేయడంలో, రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో విఫలమైందని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి విమర్శించారు. మంగళవారం రాజాపేట తహశీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్




సీజన్ ప్రారంభం అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయకపోవడం, ప్రైవేట్ కంపెనీలు తమ ఆధీనంలో కల్తీ విత్తనాలు, ఎరువులు పురుగు మందులు విచ్చలవిడిగా నిల్వచేసుకొని రైతులను మోసం చేయడానికి పూనుకుంటుంటే వాటి నివారణ కోసం ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రైతులకు అన్ని రకాల పంటలకు సంబంధించిన బీమా సౌకర్యం కల్పించాలని కౌలు, పోడు రైతులకు కూడా వర్తింపజేయాలని, లైసెన్సు లేని వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలతో జరిగే పంట నష్టాలకు ఆయా కంపెనీలే బాధ్యత వహిస్తూ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా, డివిజన్ నాయకులు మామిడాల సోమయ్య, ఇక్కిరి సహదేవ్, రేగు శ్రీశైలం, మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, ఎర్ర మల్లేష్, ఉప్పుంతల మల్లేష్, బుగ్గ నర్సింహులు, చిర బోయిన కొమురయ్య, దయ్యాల సిద్దులు, బుగ్గ కొమురయ్య, తలారి వెంకటేష్, బరిగె రాములు, కొజిగా వీరయ్య, పైస రాందాసు, బొకని బిక్ష పతి, కర్రె కిష్టయ్య, జూకంటి చంద్రయ్య, ఏమ్మ బీరప్ప తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు.

## ప్రతిభా పురస్కారం అందుకున్న సాయి మేఘ

రాజపేట, జూన్ 3 (ప్రభాతవా ర్త)



ఎస్ఎస్సి పరీక్షల్లో జిల్లా ద్వితీయ ర్యాంకు సాధించిన రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన గొట్టిపాముల సాయి మేఘన వరుసగా ప్రశంసలు అవార్డులు అందుకుంటూ మంగళవారం రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం అవార్డు అందుకున్నారు. హైదరాబాదులో ప్రజా భవన్ పక్కన ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభా పురస్కారాలు 2024 25 అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా గొట్టిపాముల సాయి మేఘన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎం జె పి సొసైటీ సెక్రటరీ సైదులు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.

## టీబీ వ్యాధిని నిర్మూలించాలి

తుర్కపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త)



టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఎం హెచ్వో మనోహర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధి నిర్మూలన కోసం మొబైల్ వ్యాన్ ను ప్రారంభించారు. రోగ అనుమానితుల కేసులను గుర్తించుటకు జ్వరము, దగ్గు, జలుబు, ఆకలి మందగించడంతోపాటు, తెమడలో రక్తం పడుతూ బలహీనంగా ఉంటూ, బరువు తగ్గిన వారిని పిలిచి అవసరమైన పరీక్షలు, ఎక్స్రేలు తీసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స చేయడం వల్ల టీబీ వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య అధికారి సాయి శోభ, పిహెచ్సి డాక్టర్ రుచిరా రెడ్డి, డాక్టర్ శ్రీవాత్సవ్, డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు




## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యలు కోసం ఇబ్బంది పడుతున్న రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు

## చెన్న కిష్టయ్య ను సన్మానించిన లయన్స్ క్లబ్ గవర్నర్



తుర్కపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త)

తుర్కపల్లి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య , మీర్పేట్ ఎమ్మెస్ రెడ్డి లయన్ క్లబ్ ఐ హాస్పిటల్ అడ్వైజర్ గుడి గంటల రాములు లు చేస్తున్న సేవలను గుర్తించి 320 సి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ వి కృష్ణ ప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## హరే రామ నామ భజ



రాజాపేట, జూన్ 3 (ప్రభాతవా ర్త)

రాజపేట మండల కేంద్రంలోని సకల దేవతా నిలయమైన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞ భజన కార్యక్రమం జరిగింది. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞ కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. హరే రామ నామ జపంతో ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతూ నెలవుగా మారింది. నంగునూరు రాజు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం ఆలయ అర్చకులు మఠంల రామేశ్వర్ దాస్ మహంత్, బెజగం శేఖర్, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను రైతులు, వినియోగించుకోవాలి

**జిల్లాలోని 23 మండలాల్లో 32 గ్రామాల్లో మొదలైన రెవెన్యూ గ్రామసభలు**

**భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం**

*తిరుమలగిరి జూన్ 3 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 20 25 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టరు తేజస్ నందు లాల్ పవర్. తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సధస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్ పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా సదస్సులో దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు వ్రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తుల స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తాసిల్దార్ హరిప్రసాద్ , ఆర్ఐ జాజిరెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్ ,శ్రీశైలం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు యోగ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



శాంతి భద్రతల రక్షణ, ముఖ్యమైన బందోబస్తులు, పండగల విధులు, ప్రజల రక్షణ, మొదలగు నిత్య విధులతో పని ఒత్తిడి గురవుతున్న పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాను మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం లో మంగళవారం యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు, వారం రోజులపాటు పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడిని అధిగమించే విధంగా యోగా తరగతులు ఉంటాయి. అర్మడ్ సిబ్బందితోపాటు విశ్రాంతిలో ఉన్న సిబ్బంది ఈ శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం నందు ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, యోగ శిక్షకులు పాపిరెడ్డి గురూజీ, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు సీజ్ ముగ్గురు నిందితుల అరెస్టు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసి విక్రయిస్తున్న నిందితుడిని, వాటిని తీసుకెళ్లి విక్రయిస్తున్న మరో ఇద్దరు నిందితులను పోలీసులు పట్టుకున్నారు.కేసుకు సంబంధించి పూర్వాపరాలను జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారము జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలో నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసి విక్రయిస్తున్న నింధితుడిని, వాటిని తీసుకపోయి విక్రయిస్తున్న మరో ఇద్దరు నిందితులని తిరుమలగిరి పోలీసులు మంగళవారం నమ్మదగిన సమాచారం పై ఏ1 నింధితుని కౌలు భూమి లో తనిఖీ చేసి అరెస్టు చేశారు. సుమారు 4,62,000/ లక్షల విలువైన 308 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, వాటిని తయారు చేయడానికి ఉపయోగించిన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైతులకు వ్యవసాయానికి నష్టం కలిగే విధంగా నకిలీ విత్తనాలు అమ్మితే భారతీయన న్యాయ సంహిత, నిత్యవసర సరుకుల దుర్వినియోగం చట్టం, ఎనిమల్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తాం అన్నారు. ఇలాంటి నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి అరుగాలం కష్ట పడి ఒక్కరైతు కూడా నష్టపోవద్దు అని కోరారు. తిరుమలగిరి కి చెందిన సింగారపు యాదగిరిస్వామి అను వ్యక్తి తిరుమలగిరి శివారులో తన భూమి చుట్టు ఉన్న వారి భూములు కౌలుకు తీసుకొని, ప్రత్తి పంట సాగు చేసుకుంటూ, ఎక్కువ దిగుబడి రాక, పండించిన పత్తి నుండి గింజలు వేరు చేసి, వాటిని పత్తి విత్తనాలు తయారు చేయవచ్చు అని యూట్యూబ్ లో చూశాడు..జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకోసం, గుర్తింపు కోసం లా అండ్ ఆర్డర్ పోలీసు తో పాటుగా సిసిఎస్ టీమ్ పని చేస్తుందని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఈ రకమైన నేరాలకు పాల్పడ్డ నిందితులపై కూడా దృష్టి పెట్టినట్లు అలవాటుగా నకిలీ విత్తనాల సరఫరా చేస్తూ నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు అని ఎస్పి హెచ్చరించారు.నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై హరికృష్ణ, ఏ ఎస్ ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ లు విద్యాసాగర్ రావు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, కర్ణాకర్, కానిస్టేబుల్ ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హోమ్ గార్డ్ మంజుల , తిరుమలగిరి పోలీసులను, అధికారులను ఎస్పీ అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*భువనగిరి రూరల్ జూన్ 03 ప్రభాతవార్త*

: ప్రజాపాలనలో ప్రజలనుండి రేషన్ కార్డుల కొరకు స్వీకరించిన దరఖాస్తులను పూర్తిగా దర్యాప్తు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా అన్నారు. మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి, జిల్లా సివిల్ సప్లై అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ, రేషన్ కార్డులందు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించమని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు జనవరి మాసంలో ప్రజా పాలనలో భాగంగా జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయుటకు గాను దరఖాస్తులు స్వీకరించినప్పటికీ జిలాల్లోని కొన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన రేషన్ కార్డు దరఖాస్తుల సమాచారం జిల్లా



సివిల్ సప్లై వారికి, రెవెన్యూ వారికికానీ సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల నుండి సమాచారం స్వీకరించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం కవిత, నర్సింహాచారి,రాజు,రమేష్,తదితరులు పాల్గొన్నరు.




# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్


*మద్దిరాల/ జూన్ 3 :ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో ఎం.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా పరిశీలించారు. మంగళవారం మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న రైతుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపిఎం మైసయ్య కేంద్రం నుండి 10,366 క్వింటాల ధాన్యాన్ని కొనటం జరిగిందని ఇంకా సుమారుగా 3 లారిల ధాన్యం ఉందని సాయంత్రం కల్లా ఎగమతి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వెంట వెంటనే లారీలను పంపి ఎగుమతి దిగుమతులు సకాలంలో జరిగేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వీవీ అప్పారావు, తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఏపీఎం మైసయ్య, ఏపీవో వెంకన్న, సీసీలు నాగార్జున, రమేష్, డియంసియస్, ఐకెపి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

*మద్దిరాల/ జూన్ 3:ప్రభాతవార్త:*



నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తమని మండల వ్యవసాయ అధికారి అనీషా రూహి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనాలను ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులకు పెసర వరి వంగడం 1638 రకం 10 కేజీల ప్యాకెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

• *తుంగతుర్తి . జూన్ 3. ప్రభాతవార్త:*

భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కు మంచి అవకాశం కల్పించిందని అన్నారు.రైతులు పౌతికి సంబంధించిన దరఖాస్తులు, భూమి పట్టా గాని రైతులు ఎవరైనా ఉంటే సంబంధించిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ లు పెట్టి దరఖాస్తు చేసుకున్నట్లయితే వాటిని పరిశీలించి అనంతరం పట్టా చేసి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన భూములకు కూడా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అలాగే మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో కూడా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధిలో దూసుకెళ్తున్న దేశం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

భారతీయ జనతా పార్టీ చివ్వెంలమండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మాధవరపు అనిల్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా దొంగరి అంజయ్య , కెయ్యల రాజకుమార్, ఉపాధ్యక్షులుగా బానోతు ధనమ్మ, ధరావత్ వీరన్న, గన్నోజు భరత్ చారి, షేక్ జానీ పాషా , కార్యదర్శులుగా ధరావత్ రఘు, పగిళ్ల జానయ్య, పెద్దపోలు రాజశేఖర్, ధరావత్ లింగ, కోశాధికారిగా తండు సైదులు లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సంకినేని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పి ప్రపంచ దేశాలకు మన శక్తిని చూపెట్టడం జరిగింది అన్నారు . కాంగ్రెస్ పాలనలో ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో మేక్ ఇన్ ఇండియా ద్వారా ఆయుధాలను సొంతంగా తయారు చేసుకొని యుద్ధంలో వాడడమే కాకుండా ఇతర



దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం చేరుకుందన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా పాకిస్తాన్ చేస్తున్న కవ్వింపు చర్యలను తిప్పి కొట్టారు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో ఆర్థిక వ్యవస్థలో దేశం మొదటి స్థానంలోకి రాబోతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల సభ్యులందరూ మండలంలో పార్టీ పటిష్టత కోసం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పేర్వాల లక్ష్మణరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు బిట్టు నాగరాజు, జంపాల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచకొండ రామకృష్ణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

తిరుమలగిరి జూన్ 3 ప్రభాతవార్త.



జలాల్పూర్ లో ఐకెపి ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ .మంగళవారం తిరుమలగిరి మండలంలోని జలాల్పురం శ్రీ సంగమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అక్కడ ఉన్న రైతుల తో మాట్లాడారు, ఈ కేంద్రం నుండి సుమారుగా 11000 క్వింటాల ధాన్యాన్ని ఎగుమతి చేయడం జరిగిందని ఇంకా 2000 బస్తాలు మిగిలినవి, మంగళవారం సాయంత్రం కల్లా త్వరగా లారీల ద్వారా ఎగుమతి చేయాలని కలెక్టర్ ఏపిఎం మధుసూదన్ కు ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వెంట వెంటనే లారీలను పంపి ఎగుమతి దిగుమతులు సకాలంలో జరిగేటట్లుగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్ సోజు చామంతి నరేష్ డి ఆర్ డి ఓ పి డి వీవీ అప్పారావు, ఆర్డీవో మధుసూదన్, డిఎస్ఓ రాజేశ్వరరావు, తాసిల్దార్ హరిప్రసాద్ ఎంపీ ఓ బీమ్ సింగ్ ఐకెపి సిబ్బంది సోమేశ్వరి ఎలిషా భారతమ్మ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు

సూర్యాపేట టౌన్, జూన్ 03, ప్రభాతవార్త:

పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయం తీసుకోవడం ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టులాంటిదని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ముందస్తుగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నా అమలు సాధ్యం కావడం లేదన్నారు. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు మొత్తం 18 సబ్జెక్టులు ఉంటాయని, 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, లేదా జూన్ 30నాటికి వాయిదా వేస్తే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను లెక్కించే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉన్న చోట ఉపాధ్యాయులు, విద్యార్థి నిష్పత్తిలో ప్రధానోపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.



# రెండవ ఇంక్రిమెంట్ మంజూరుకు డిమాండ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకులను మే 4 2023 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము సుమారు 3,500 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును క్రమబద్ధీకరణ చేయడం జరిగింది. కాగా వీరికి ప్రతి సంవత్సరము సర్వీస్ రూల్స్ ప్రకారం ఇంక్రిమెంటు ఉంటుంది. అయితే గత సంవత్సరం 2024 లో ఎలాంటి ఆటంకం లేకుండా మొదటి ఇంక్రిమెంట్ ని రాష్ట్రవ్యాప్తంగా క్రమబద్ధీకరించబడిన అందరి లెక్చరర్లకు సర్వీసు రూల్స్ మేరకు ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది. అయితే ఈ సంవత్సరం 2025 లో మాత్రం ప్రభుత్వం నుంచి గాని కోర్టుల నుంచి గాని ఇంటర్మీడియట్ ఉన్నతాధికారాల నుంచి గాని ఎలాంటి లిఖితపూర్వకమైన ఆదేశాలు లేనప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లకు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ మౌఖిక ఆదేశాలు ఉన్నాయని చెప్పి ఇంక్రిమెంట్ ని ఆపడం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 3,500 మంది లెక్చరర్లు ఆందోళన గురవుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అడ్వాన్స్ సప్లమెంటరీ పేపర్ వాల్యుయేషన్ లో కూడా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ 475 (టీజీ జెఎల్ఏ 475)ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మూల్యాంకన క్యాంపులలో నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పటికైనా అధికారులు జిల్లా డిస్టిక్ ఇంటర్మీడియట్ అధికారులకు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ కు వెంటనే ఆదేశాలు జారీ చేసి రెండో ఇంక్రిమెంట్ వేసేలా చర్యలు తీసుకోవాలని టీజీజెఎల్ఏ 475 అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాట శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సిహెచ్ కృష్ణ, జిల్లా అధ్యక్షులు గుణగంటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# మాదిగ శాసనసభ్యులకు మంత్రి పదవి ఇవ్వాలి

సూర్యాపేట టౌన్, జూన్ 03, ప్రభాతవార్త:

మాదిగ శాసనసభ్యులకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులు కేటాయించాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా మాదిగలకు మంత్రి పదవులు కేటాయించడం లేదని, గతంలో సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి, మోత్కుపల్లి నరసింహులుకు మాత్రమే మంత్రి పదవి చోటు దక్కిందని అన్నారు. సామాజికపరంగా ఇతర సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తున్నప్పుడు మాదిగలకు ఎందుకు కేటాయించరని మంత్రి పదవి మాదిగ శాసనసభ్యుల హక్కు అని తెలిపారు. రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం 33 లక్షల మాదిగ జనాభా, తొమ్మిది శాతం ఉన్న మాదిగలకు ఉత్తర తెలంగాణలో ఒకరికి, దక్షిణ తెలంగాణలో ఒకరికి మంత్రి పదవులు కల్పించాలని, ఇటీవల గెలిచిన సీనియర్ శాసనసభ్యులకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులు చోటు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# గ్రామాలలో రెవెన్యూ సదస్సులలోభూ సమస్యలు పరిష్కారం

కొండమల్లేపల్లి,3జూన్.(ప్రభాతవార్త:

చిన్న అడిశర్లపల్లి, చెన్నంనేనిపల్లి గ్రామాలలో మంగళవారం ప్రజలవద్దకే రెవెన్యూ నినాదంతో రైతులు భూభారతిలో భూ సమస్యలు పరిష్కరించుకోవాలని, ప్రజల్లోకి భూ భారతిని విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఎంపిడివో బాలరాజురెడ్డితో కలిసి భూ భారతి రెవెన్యూ సదస్సును స్థానిక తహసీల్దార్ నరేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులే గ్రామస్తులవద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని, ప్రజలు కార్యాలయాలకు వెళ్లనవసరం లేదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉంటే ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తుందని అన్నారు. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో 5 ధరఖాస్తులు వచ్చాయన్నారు. చెన్నంనేనిపల్లిలో డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి రైతులు 24 ధరఖాస్తులను డిప్యూటీ తహసీల్దార్కు అందించినట్లు తెలిపారు. మొత్తం 29 భూ సమస్యల ధరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. బుధవారం చింతకుంట్ల, ఫకీర్పురం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయని అన్నారు. వారి వెంట ఆర్ఐలు ఐశ్వర్యరెడ్డి, శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్‌లు కవిత, సంతోష్, శ్రీనివాస్, సంగీత, పంచాయతీ సెక్రటరీలు సరస్వతి, శిరీష, వీఆర్ఏలు రామకృష్ణ, జానీ, తదితరులు ఉన్నారు.




# బిజెపి మండల అధ్యక్ష పదవిపై పునఃపరిశీలన చేయాలి

కొండమల్లేపల్లి,3జూన్.(ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ కొండమల్లేపల్లి అధ్యక్షపదవిని ఏకగ్రీవంగా ఎంచుకోవడమనేది అవాస్తవమని, అధ్యక్ష బరిలో ఉన్న సీనియర్ నలుగురు నాయకులను పక్కనపెట్టి పోటీలో లేని వ్యక్తిని తెరపైకి తీసుకువచ్చి మండల అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని మండల సీనియర్ నాయకులు అన్నారు. జిల్లా అధ్యక్షుడు, సీనియర్ నాయకులను సమీక్షించకుండా సొంత నిర్ణయంతో పోటీలో లేనివ్యక్తికి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చినందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా జిల్లా అధ్యక్షులు సీనియర్ మండల కమిటీని సమీక్షించి పునపరిశీలించి సరైన వ్యక్తికి మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని సీనియర్ కొండమల్లేపల్లి మండల నాయకులు కోరారు.

## సి.పి.ఐ.సూర్యాపేట జిల్లా 4 వ మహాసభను జయప్రదం చేయండి

*తిరుమలగిరి జూన్ 3 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం వెలిశాల క్రస్ రోడ్డులో సి.పి ఐ. జిల్లా 4 వ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరిచడం జరిగింది. ఈ కరపత్రం ఆవిష్కరణ సందర్భంగా సిపిఐ కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ నాడు స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ పోరాటం చేసి భారతదేశానికి ముఖ్య పాత్ర పోషించింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి 10 లక్షల భూమి పేదలకు పంచింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, తెలంగాణ సాధించడంలో ప్రత్యేక పాత్ర పోషించింది. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద కార్మిక, కర్షక, మహిళ, యువజన విద్యార్థి సంస్థ ప్రజల కోసం పోరాటాలు చేస్తుంది. 100 సంవత్సరాల పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా నాల్గవ మహాసభలు సూర్యాపేట పట్టణంలోని రితిక ఇన్ హోటల్ ఈనాడు ఆఫీసు ఎదురుగా జరుగుచున్నది. ఈ మహాసభలో ముఖ్య అతిధులుగా కామ్రేడ్



కోనమనేని సాంబశివరావు, ఎమ్మెల్యే శాసన సభ్యులు. కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, కామ్రేడ్ నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యులు ఇతర నాయకులు పాల్గొననున్నారు. కావున ఈ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సయ్యద్ ఫయాజ్ మియా, మండల సహాయ కార్యదర్శి సట్టు నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇక్బాల్ , ప్రజానాట్యమండల్లి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, సుంచు సత్తయ్య, దేవర నరసయ్య, గుగులోత్ బీమా, పి రాములు, దేవర వెంకన్న, గుగులోతు రాజు, దేవర వీరన్న పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ కోసం అడ్మిషన్లు కోరుతున్నాం

*తుంగతుర్తి జూన్ 3:ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి గాను ప్రవేశం కోరుతున్నట్లు కస్తూర్బా బాలికల గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారి ఎం.కల్పన తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా బాలికల గాంధీ విద్యాలయంలో 2025 !!26 గాను ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో ఎంపీసీ ,బైపీసీ గ్రూపులలో ఆసక్తిగల విద్యార్థులు అడ్మిషన్లుచేయవచ్చునని తెలిపారు .

## ఈనెల 5 న ఎక్సైజ్ వాహనాల వేలం

*తుంగతుర్తి . జూన్ 3. ప్రభాతవార్త:*



ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 5 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరిం డెంట్ ఆదేశాల మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వివిధ రకాల 20 వాహనాలను ఈనెల 5 న 10 గంటలకు వేలంపాట నిర్వ హిస్తున్నామని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేందుకు సగం డబ్బులను డిపాజిట్ గా చెల్లించి పాల్గొనాలని కోరారు

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

*గుండాల ,జూన్ 3 ప్రభాతవార్త:*



భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామాల్లో భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ హరికృష్ణ అన్నారు. మంగళవారం బ్రాహ్మణపల్లి, వంగాల గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సు లో పాల్గొని మాట్లాడుతూ భూభారతిలో రెవెన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పరిష్కారం కోసం విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని అన్నారు .ముఖ్యంగా చనిపోయిన వారి స్థిర, చరస్తులు కలిగి ఉన్న రైతులు సర్వేనెంబర్ ప్రకారంగా ఎలాంటి మార్పులు చేర్పులు ఉన్న చనిపోయిన వారి భూములు మార్పు చేసుకోవాలన్న పెండింగ్ లో ఇతర సమస్యలు ఏవి ఉన్నా కూడా ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే విచారణ జరిపి పరిష్కరిస్తామని అన్నారు .ఇందులో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో 106 దరఖాస్తులు రాగ వంగాల గ్రామంలో 31 దరఖాస్తులు వచ్చినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నీలిమ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ,ఆర్ఐ అనసూర్య ,కృష్ణ నాగార్జున, ఎల్లయ్య, యాదగిరి, మాధవి ,ఉమా ,వెంకన్న ,యాకు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

సుశిక్షి తులైన అధ్యాపక బృందం స్వీయ పర్యవేక్షణలో విద్యార్థుల వ్యక్తిగత ప్రతిభను వెలికి తీయడంతో పాటు వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు. ఈనెల 6 నుండి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమ సన్నాహకంలో భాగంగా మంగళవారం తమ పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల పరిధిలోని అన్ని ఆవాసాలలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే అల్వాలపాడు గ్రామంలో నిర్వహించిన ముందస్తు బడి ఈ డు



పిల్లల తల్లిదండ్రులతోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలను కలిసి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని, ఇంటింటికి తిరిగి ప్రవేశాల స్వీకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సేవా నాయక్, సైదా నాయక్, వెంకన్న, రాజు, వెంకటేష్, మట్టయ్య లతో పాటు ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహస్వామి, లక్షి ్మ, దశరథ నాయక్, శ్రీనివాసు, విజయలక్షి ్మ, నరేందర్, లలిత తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనె నాణ్యమైన విద్య

*భువనగిరి రూరల్ జూన్ 3 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కొరకు మంగళవారం చేపట్టిన ప్రచార జాతకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ప్రారంభించి మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై ప్రచార జాత నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వెలువడిన ఎస్ఎస్సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాను ఏడవ స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన, విలువలతో కూడిన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడం అనేది బాధ్యతగా తీసుకొని ప్రచార జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించి ప్రాథమిక విద్య బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జిల్లా విద్యాధికారి కె సత్యనారాయణ, టీజీజెఎసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టి ఎస్ ఎం ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే మమత, కోశాధికారి బి ముత్యాలు, కార్యదర్శులు కె రాజగోపాల్, ఎస్ సుధర్మారెడ్డి, కే రవికుమార్, జీవీ రమణారావు, శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు సంజీవరెడ్డి, బాలసుబ్రమణ్యం, జిల్లా విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి, సేక్టోరియల్ అధికారి పి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తరగతి గదుల భవనాలకు స్థల పరిశీలన

*తిరుమలగిరి జూన్ 3 ప్రభాతవార్త.*



తెలంగాణ నీటి పారుదల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వగ్రామమైన , తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపురేఖలు రానున్నాయి. ఇటీవల మంత్రి స్వగ్రామ పర్యటనలో గ్రామస్థుల కోరిక మేరకు ఇచ్చిన హామీలలో బాగంగా 3కోట్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధులు పాఠశాల అభివృద్ధి పనులకు కేటాయించారు. అట్టి హామీలు కార్యరూపం దాల్చడంలో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం , జిల్లా ఉన్నతాధికారులు , డీఈవో కె . అశోక్, డి ఈ ఏఈ రంగారావు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్ శ్రీధర్ తదితరులు గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేసి, కావలసిన సౌకర్యాలను సంబంధిత హెడ్ మాస్టర్ లు మాశెట్టి శ్రీనివాసులు, కె సత్తయ్య ను అడిగి తెలుసుకున్నారు. మంత్రి హామీలు కార్యరూపం దాల్చున్నందున పేరెంట్స్, గ్రామస్థులు, గ్రామ పెద్దలు , యూత్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్.

*తిరుమలగిరి జూన్ 3 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో ఫీడర్ ఛానల్ లో ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనిని సూర్యాపేట కలెక్టర్ పరిశీలించారు మంగళవారం తిరుమలగిరి మండలంలో పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ పవర్ ఎంజిఎన్ఆర్ఇజిఎస్ లో భాగంగా కాలువలలో పూటికతీత పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలతో కలెక్టర్ ముచ్చటించారు. రోజు ఎంత కూలి అందుతుందని కూలి లంక పద్మను కలెక్టర్ అడగగా 200 రూపాయలు పడుతుందని ఆమె కలెక్టర్కు వివరించారు. మీ పిల్లలను చదివిస్తున్నారా అని కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు అందరూ తప్పక పిల్లలను బడికి పంపాలని కలెక్టర్ వారిని కోరారు ఉపాధి హామీ పనులను ఎక్కువమంది కూలీలను సమకూర్చి చేపించాలని కలెక్టర్ పేర్కొన్నారు అక్కడ ఉన్న ఇతర రాష్ట్రానికి చెందిన విద్యార్థి పవన్ హిందీలో కలెక్టర్ తేజస్తో ముచ్చరించారు పవన్ చెప్పిన మాటలకు కలెక్టర్ అతనిని అభినందించి పెన్నులు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఆర్డిఓ వేణుమాధవ్ రావు డిఆర్ ది ఓ పి డి వివి అప్పారావు తాసిల్దార్ హరిప్రసాద్ అధికారులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

*అడ్డగూడూరు, జూన్ 03 ప్రభాత వార్త:*



భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ శేషగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. 57 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించ వద్దు

*.తుంగతుర్తి. జూన్ 3. ప్రభాతవాధ్తాన్యం*

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించ వద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.మండలం లోనీ గొట్టిపర్తి ,వెంపటి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడుతూ మండలంలోని వెంపటి గ్రామం వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న రైతుల తో మాట్లాడారు, ఈ కేంద్రం నుండి సుమారుగా13,596 క్వింటాల ధాన్యాన్ని కొనటం జరిగిందని ఇంకా సుమారుగా 3000 బ్యాగులు ఈరోజు సాయంత్రం కల్లా ఎగమతి చేయడం జరుగుతుందని సెంటర్ ఇన్చార్జి సి సి రామయ్య కలెక్టర్ కు వివరించారు. అనంతరం గొట్టిపర్తి ఐకెపి సెంటర్ ను పరిశీలించారు . గొట్టిపర్తిలో ఇప్పటివరకు 17000 కింటాలు ధాన్యం కొనడం జరిగిందని ఇంకా సుమారుగా 5000 బ్యాగులు ధాన్యం సిద్ధంగా ఉన్నాయని సెంటర్



ఇంచార్జ్ కేతిరెడ్డిలత కలెక్టర్ కు వివరించారు. వెంట వెంటనే లారీలను పంపి ఎగుమతి దిగుమతులు సకాలంలో జరిగేటట్టుగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వీ అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్ఓ రాజేశ్వరరావు, తహసిల్దార్ దయానందం ఎంపీడీవో సురేష్ కుమార్ ఐకెపి సిబ్బంది, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

### శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి రూరల్ జూన్ 03 ప్రభాతవార్త :*



అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఏకే ప్యాలెస్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇళ్ళు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఒక పండుగ వాతావరణలా నిరుపేదల కళ్ళల్లో సంతోషం కనబడుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరు పేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ 5 లక్షల సహాయం లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. అర్హులైన పేద వారికి ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పట్టాల పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకొని పభుత్వం అందిస్తున్న 5 లక్షల సహాయం పొందాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న వెంటనే ప్రభుత్వం మీ ఖాతాల్లో లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని,తదుపరి బేస్మెంట్ వాల్స్, పై కప్పు పూర్తయిన వెంటనే ప్రభుత్వం ద్వారా పేదలకు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జడ్పీ సీఈఓ శోభారాణి,ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్, హౌసింగ్ పి. డి విజయ్ సింగ్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాల ఎంపిక తోనే అధిక దిగుబడులు

*మిర్యాలగూడ. జూన్ 3 ప్రభాతవార్త:*

ౖతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తుత వానకాలం సీజన్ కు రైతులకు మేలైన నాణ్యమైన విత్తనాలను అందించే లక్ష ్యంతో వినూత్నంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం" అనే కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో రూపొందించిన మేలైన వరి విత్తనాల మినీ కిట్లను మంగళవారం స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ సైదా నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టే లక్ష ్యంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ప్రస్తుత వానాకాలం సీజన్ లో అధిక దిగుబడిని చ్చే కేఎన్ఎం 16 38 వరి విత్తనాలతో పాటు పెసర పాకే ట్ల లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ విత్తనాల వల్ల భూసార పరిరక్షణతో పాటు 10 శాతం నుండి15 శాతం అధిక దిగుబడు లు సాధించవచ్చన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న విత్తనాల ను రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని గ్రామంలో మిగతా



రైతులకు తక్కువ ధరకే విక్రయించవచ్చ న్నారు. సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబించి, భూసారంతోపాటు, నేల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచి తెగుళ్ల బారిన పంటలు పడకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. ఈనెల 12న ఏరువాక పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్క రైతు నాగలి పట్టి ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిందా. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, కొండ జోష్ గౌడ్. పొలగాని వెంకటేష్ గౌడ్, గుండు నరేందర్. సారెడ్డి శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధర్మానాయక్ , చల్లారెడ్డి, శ్రీనివాస్,సూర్య నాయక్, ఏ ఈ ఓ లు షఫీ, రమేష్, గోపి, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ

*సూర్యాపేట టౌన్, జూన్ 03, ప్రభాతవార్త*

:అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్స వం పురస్కరించుకొని ఈనెల 5న పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. మంగళ వారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ కార్యాలయము లో అవగాహన ర్యాలీ పోస్టర్ ను సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరస్కరించడం, పర్యావరణాన్ని పరిరక్షి ంచడం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు ఉదయం 7 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నందున విద్యార్థులు, పట్టణ ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతము చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్ సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్ పాల్గొన్నారు..



## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*



పేదలకు మెరుగైన, నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రిసహాయనిధి పథకం(సిఎంఆర్ఎఫ్) అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. పట్టణంలోని25వ వార్డు పరిధిలో గల ఊట్ల సరళ (అన్నమయ్య)కుటుంబ సభ్యులకు రూ.1.75వేల విలువ గల సిఎంఅర్ఎఫ్ చెక్కును వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి బాలు, మాజీ కౌన్సి లర్లుదేశిడి శేఖర్‌రెడ్డి, క్రికెటర్ జాని, ఇంచార్జిలు గిరిధర్, అరీఫ్,నాయకులు శ్రీనివాస్‌రాథోడ్, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కందిబండలో జలబిందెల గ్రామోత్సవం





*మేళ్లచెరువు జూన్ 3 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో మంగళవారం శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామివారి నూతన దేవాలయ పునః ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా జలబిందెల గ్రామోత్స వం, క్షీరాదివాసం, జలాదివాసం, దాతాదిమూల దైవత్యహోమం, ప్రబంధ పారాయణము, శ్రీవిశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవచనము, తిరువారాధన,ప్రోబోది పుష్కరిణీ ఆరాధన, నవకలశ స ్నపన క్షీరాదివాసం, చతుర్ధశ కలశ స్థపన జలాదివాసం, అష్టమంగళ పంచాయుధ స్థాపన, మన్యసూక్తహోమము, సింధూర అర్చన, మూలమంత్రహోమము, ఆదివాసాంగ హోమము, యజ్ఞ పాయస ఆరగింపు, విశేష అర్చనలు, పూజలు కన్నులపండువగా జరిగాయి. నాభిశిల ప్రతిష్టకార ్యక్రమాల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, జపఅనుష్టానములు, మత్యంగ్రహణం, మంటవపూజలు, నవకలశ స్నపనము, పంచగవ్యాదివా సవ ు, తీరాదివాసము, జ లాదివాసము, ప్రభూత బలిహరణ, నూతన విగ్రవ ాముల జలప్రవేశము, జపానుష్టానములు, మూలమంత్ర హోమ ములు,సువాసిని స్త్రీలతో సామూహిక కుంకుమా ర్చనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంం ాపాక సుబ్రహ్మణ్యశర్మ,బొర్రా వాసుదేవాచార్యులు,గోపాలాచార్యులు,తి రునగరు శ్రీనివా సాచార్యులు,కేశవాచార్యులు,నర్సి ంహాచార్యులు,గాయం గోపిరెడ్డి,పొనగండ్ల చినవీరారెడ్డి,బూదాటి వెంకటరెడ్డి,పత్తిపాటి నాగిరెడ్డి,పొనగండ్ల మహేం ద్రరెడ్డి,పత్తిపాటి చినవీరారెడ్డి,కొండా వెంకటేశ్వర్లు,కందిబండ శ్రీచెన్నకేశవ డెవలప్‌మెంట్ సొసైటి సభ్యులు,బొ డ్రాయి ప్రతిష్ట కెసిడిఎస్ కమిటి సభ్యులు,దాతలు,మా జీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి కి సహస్రనామ ఫల పుష్పార్చన



**హుజూర్‌నగర్ రూరల్, జూన్ 03, ప్రభాతవార్త:**

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ శల్యులికంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థాన క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృతఅభిషేకం, నాగవల్లి దళాలతో ప్రత్యేక పూజా కార్యక్రమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. సింధూరం ,పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన జరిపారు. స్వామివారికి ప్రీతికరమైన పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల ప్రసాదాలు నివేదించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ పూజల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్‌కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, గిరిధర్, ప్రమోద్‌కుమార్, వీరేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సత్యం, విశ్వనాథ్, అనసూర్యమ్మ, సముద్ర, పుష్పలత, సక్కుబాయమ్మ, శిరీష, అరుణమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం



**గరిడేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త :**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చొరవతో మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారమైందని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి 100 కే.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం స్థలాన్ని గుర్తించి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అందుబాటులోకి వస్తుందని తద్వారా గ్రామ ప్రజలకు లో వోల్టేజ్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఆయన గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లైన్ మెన్ కుంట వెంకయ్య, కాంట్రాక్టర్ సిహెచ్ ఉపేందర్, గ్రామస్తులు మట్టయ్య, లక్ష్మణ్, వెంకన్న, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**చింతలపాలెం, జూన్ 3 (ప్రభాత వార్త) :**

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజ్ (ఇంగ్లీష్ మీడియం)లో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు మంగళవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ, సీఈసీ గ్రూపుల్లో జూనియర్ లెక్చరర్ గెస్ట్ పోస్టులకు అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకావాలన్నారు.!!!అభ్యర్థులు ఎంఎస్ సి, బీఈడీ అర్హత కలిగి ఉండాలని. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తెలుగు - 1, ఇంగ్లీష్ - 1, సివిక్స్ - 1, ఎకనామిక్స్ - 1, కామర్స్ - 1, నర్సింగ్ - 1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 4 నుండి జూన్ 7 వరకు కాలేజీ స్పెషల్ ఆఫీసర్ కు!!!దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు స్పెషల్ ఆఫీసర్ టీ. ప్రసన్న సంప్రదించాలని విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సూచించారు

# నాణ్యమైన విత్తనం ద్వారానే అధిక దిగుబడులు

**నేరేడుచర్ల జూన్ 3 ప్రభాతవార్త:**

నాణ్యమైన విత్తనం ద్వారానే అధిక దిగుబడులు సాధించవచ్చని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావిద్ పేర్కొన్నారు, మంగళవారం జయశంకర్ వ్యవసాయవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిననాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న పథకం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ముగ్గురు అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూవంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినవుడు



దిగుబడులు కనీసం 1015 శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు, రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 23 సంవత్సరాల వరకు వినియోగించవచ్చన్నారు, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించి విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, స ా చ స ల వ ప ట క వ్వ డ అ ద జ య బ డుతుందన్నారు, విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 23 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతోఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్ల జూన్ 3 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురిగి సైదులు కోరారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం బోడల్ దిన్న గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించిన




సందర్భంగా మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందన్నారు, రైతులు ఈ సదస్సులను చేసుకోవాలని పిలుపునిచ్చారు, మండలంలో ని అన్ని గ్రామపంచాయతీలను నేటి నుండి ఈనెల 18 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ మోనిక రైతులు తదితరులు పాల్గొన్నారు

# నెలవారి పాస్ ఉన్న టోల్ వసూళ్లు

**లబోదిబోమంటున్న వాహన యజమానులు**

**నేరేడుచర్ల జూన్ 2 ప్రభాత వార్త:**

జడ్చర్లభద్రాచలం జాతీయ రహదారిపై నేరేడుచర్ల మండలం మూసీ నది వంతెన సమీపంలో ఆలగడప టోల్గేట్ యాజమాన్యం వాహన యజమానులు నెలవారి పాస్ తీసుకున్నప్పటికీ తిరిగిటోల్ వసూళ్లు చేయడం పట్ల వాహన యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, నిబంధనల ప్రకారం టోల్ ప్లాజా నుండి 20 కిలోమీటర్ల పరిధిలోపు 350 రూపాయలు చెల్లించి నెలవారి పాస్ తీసుకోని ప్రయాణించే అవకాశం ఉంది, ఈ నిబంధన ప్రకారం నేరేడుచర్ల పట్టణము మండలానికి చెందిన పలువురు వాహన యజమానులు 350 రూపాయలు చెల్లించి నెలవారి పాస్ తీసుకున్నప్పటికీ వాహన ఫాస్ట్ ట్యాగ్ కార్డు నుండి తిరిగి టోల్ వసూలు చేస్తూ ఉండడం




Customer Cash Receipt

01-06-2025 Time: 12:04:18

| Transaction Details | |
|---|---|
| Name | SRINU |
| Mobile No. | 9553375532 |
| Tag Id | 34161FA820328EE8384A7FA0 |
| Vehicle Registration Number | TG291656 |
| Purchase Date | 2025-06-01 |
| End Date | 2025-06-30 |
| Plaza Name | 536457 - Alagapada Toll Plaza |
| Amount | 350 |
| Transaction Status | SUCCESS |
| Pass Type | Local20KM |

This is a computer generated receipt, no signature required.

పట్ల నెలవారి పాసులకు, ఫాస్ట్ ట్యాగ్ నుండి రెండుసార్లు టోల్ చెల్లించాల్సి వస్తుందని వాహన చోదకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, జూన్ 1 టీజీ 291656 నెంబర్ గల వాహనం నెలవారీ పాస్ తీసుకున్నప్పటికీ నేడు అంటే 3 తేదీననేఫాస్ట్ ట్యాగ్ ద్వారా కూడా టోల్ వసూలు చేశారు, ఈ విధంగానే మరికొన్ని





వాహనాలకు కూడా వసూలు చేసినట్లు వాహన యజమానులు లబోదిబోమంటున్నారు, ఈ టోల్ ప్లాజా వద్ద నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకున్నా టోల్ ప్లాజా ఏర్పాటుచేసి రెండు విధాలుగా టోల్ వసూలు చేస్తున్న యాజమాన్యంపై తగు చర్య తీసుకోవాలని వాహన యజమానులు డిమాండ్ చేస్తున్నారు, ఈ విషయం సంబంధిత టోల్ ప్లాజా సిబ్బందిని ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# ఖబరస్థాన్ లో మౌలిక వసతులు కల్పించాలి

**కోదాడ ,జూన్ 3, ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున ముస్లింల స్మశాన వాటిక లో పెరిగిన పిచ్చి కంపచెట్లను తొలగించి శుభ్రం చేయాలని ఖబరస్తాన్ ఆదహాక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి. అతహార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ రాబిన్ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున ముస్లింలు చనిపోయిన వారి తల్లిదండ్రులు, బంధువుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసేందుకు వస్తారని, వెంటనే మున్సిపల్ అధికారులు ప్రతి సంవత్సరం మాదిరిగానే స్మశాన వాటికలో వీధిదీపాలు, త్రాగునీరు, మురికి కాలువను శుభ్రం చేసి మౌలిక వసతులు కల్పించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఖబరస్తాన్ అడాహక్ కమిటీ ఇన్చార్జ్ ఎండి అతాహార్, షేక్ మహిమూద్, షేక్ జానీ, షేక్ శారు తదితరులు పాల్గొన్నారు.



# ఎప్పుడూ రక్తమోడుతున్నా పట్టించుకోరా...

### ప్రమాదాలను అదుపుచేయడానికి చర్యలు తీసుకోండి-గ్రామ ప్రజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

ఆర్చి దగ్గర ఎప్పుడూ ఏదో ఒక యాక్సిడెంట్ జరుగుతున్నది. ఎన్నో ప్రాణాలు పోయినాయి అయినా కేవలం కొందరి స్వార్థం కోసం ఇంతమంది ప్రజలను బాధ పెట్టడం ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు మండలంలోని యల్లారెడ్డి గూడెం ప్రజలు.గ్రామంలోని చెర్వుగట్టు ఆరివ వద్ద వాహనాల రాకపోకలను అదుపు చేయడానికి సరైన కార్యాచరణ కొరవడడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పడం లేదు.మంగళవారం ఆర్చి వద్ద జరిగిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.దనిపై స్పందిస్తూ స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఈరోజు వెంకటయ్యకు జరిగింది రేపు నీకు జరగవచ్చు నాకు జరగొచ్చు.కొద్ది రోజుల క్రితం ఒక మహిళ ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకున్నది, దీనికి పరిష్కార మార్గం లేదా? నిత్యం ఊర్లో అందరూ తిరిగే మెయిన్ సెంటర్ ఇది, ఫ్లై ఓవర్ బ్రిడ్జి వస్తేనే దీనికి పరిష్కారం ఉంటది ఊర్లో అందరూ సహకరించుకొని ఫ్లైఓవర్ బ్రిడ్జితెచ్చు కుందాం అని పిలుపునిచ్చారు నాయకులు రేగట్టె శ్రీనివాస్ రెడ్డి. మన మండల వాసి జిల్లా నాయకులు రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి గ్రామస్తులమంతా విన్నవించుకుని ఫ్లైఓవర్ బ్రిడ్జిని సాధించుకు దామని అన్నారు.100 శాతం ఫ్లై ఓవర్ బ్రిడ్జ్



వస్తేనే దీనికి పరిష్కారం, మనుషుల్లో స్వార్థం పెరిగింది ప్రాణాలు పోయినా చలనం లేదు, అయ్యో జంతువులు జంతువులను, పక్షులు పక్షులను కాపాడుకుంటున్నాయి కానీ మనిషి అనే వింత జంతువు స్వార్థంతో బతుకుతున్నారు ,ఇంకా ఎన్ని ప్రాణాలు బలి కొంటారు,దయచేసి ఇది ప్రజలందరికీ సంబంధించిన సమస్య అందరు సహకరించాలి , దీనికి పార్టీలకతీతంగా అందరు నాయకులు సహకరించాల్సి ఉందిగా ఆయన కోరారు.

# ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించాలి

### నాణ్యమైన విత్తనంతోనే రైతు అభివృద్ధి



చింతలపాలెం, జూన్ 3 (ప్రభాత వార్త):

ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించాలని మండల వ్యవసాయాధికారి శశాంక్ అన్నారు. మంగళవారం చింతలపాలెం మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లో 30 మంది రైతులను ఎంపిక చేసి, మండల వ్యవసాయ కార్యాలయంలో వారికి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే నినాదంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు రైతులను (ఇద్దరు వరి, ఒకరు పెసర) ఎంపిక చేసి, ఆ రైతులకు బీపీటీ 5204 రకానికి చెందిన వరి విత్తనాలు (ప్రతి రైతుకు 5 కిలోలు), ఎమ్ జీజి 385 రకానికి చెందిన పెసర విత్తనాలు (2 కిలోలు) సరఫరా చేశారు. ఉచితంగా ఇచ్చే ఈ విత్తనాలపై కేవలం ..50 నామమాత్రపు ఖర్చు మాత్రమే ఉంటుందని, ఈ విత్తనాలను రైతులు స్వయంగా ఉత్పత్తి చేసి, అదే గ్రామంలో ఇతర రైతులకు సరఫరా చేయగలుగుతారన్నారు., శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త స్వాతి, విస్తరణ అధికారులు సంధ్య, దుర్గభవాని తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిలా పై ట్రెక్కింగ్ చేసిన నార్కట్‌పల్లి చిన్నారులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

300 ఫిట్ ర్యాపెలింగ్ జిఫ్ లైన్ రాక్ క్లైమింగ్ స్కూల్ లో మౌంట్ ఎవరెస్ట్ కోచ్ అన్విత రెడ్డి, ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన టీజీ లింగం గౌడ్ కుమారులు సూర్య తిరుమల 10 సం, తారక్ రామ్ 7సం" లు ఆకర్షణీయమైన వారాంతపు కార్యకలాపాలు మరియు ట్రెక్కింగ్‌లను నిర్వహించడానికి ప్రసిద్ధి చెందిన ఇండియా హైక్స్ హైదరాబాద్ చాప్టర్ ఇటీవల 7 నుండి 50 సంవత్సరాల వయస్సు గల 30 మంది సభ్యుల బృందంతో చారిత్రాత్మక భువనగిరి కోటను అన్వేషించింది. ఆ రోజు సాహసయాత్రతో నిండిపోయింది, వీటిలో అనుభవజ్ఞులైన బోధకులు అన్విత రెడ్డి మార్గదర్శకత్వంలో శిఖరానికి ట్రెక్కింగ్,



రాపెల్లింగ్ మరియు జిప్‌లైనింగ్ ఉన్నాయి వీటిలో , మాలావత్ పూర్ణ , ఆనంద్, అన్విత రెడ్డి, మౌంట్ ఎవరెస్ట్‌ను కూడా అధిరోహించారు. అడ్రినలిన్ రష్‌తో పాటు, ఆ బృందం ఒక చిన్న క్లీనప్ డ్రైవ్‌ను అలోక్ రాజు, మహదేవ్, మనీషా, రాహుల్ బజాజ్, భవాని, ధీరజ్ మానసా, నిర్వహించింది, ప్రకృతిని వారు కనుగొన్న దానికంటే శుభ్రంగా ఉంచాలనే వారి నిబద్ధతను బలోపేతం చేసింది. సమూహంలోని పిల్లలు శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యతను, స్థిరమైన జీవనం మరియు కోట యొక్క గొప్ప చరిత్రను నేర్చుకున్నారు, అదే సమయంలో బహిరంగ సామాజికీకరణ యొక్క ప్రయోజనాలను ఆస్వాదిస్తున్నారు. ఇది వినోదం, ఫిట్‌నెస్ మరియు పర్యావరణ స్పృహ యొక్క పరిపూర్ణ సమ్మేళనం. ఇంతమందికి మంచి అనుభవాలను అందించిన ఇన్ స్ట్రక్టర్స్ నెల్లూరు రాకేష్, సోను లకు కృతజ్ఞతలు తెలిపారు నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా టీజీ లింగం గౌడ్ పాల్గొన్నారు.

# ఉప్పలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

అనంతగిరి జూన్ 03 ప్రభాత వార్త :



ఉప్పలమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో బట్ట చిన్న వెంకన్న స్వగృహంలో ఉప్పలమ్మ తల్లి పండుగకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉప్పలమ్మ తల్లికి ప్రత్యేక పూజాలు నిర్వహించి మాట్లాడారు గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలన్నారు.గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలకు ఎల్లకాలం ఉండాలన్నారు.ప్రతి ఏడాది ఉప్పలమ్మ తల్లి పండుగ నిర్వహిస్తూ సంస్కృతి,సంప్రదాయాలను కొనసాగిస్తున్న వెంకన్న కుటుంబాన్ని అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని, తక్షణమే పూర్తి చేయాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ఇటీవలి నూతనంగా ప్రహరీ గోడ నిర్మాణం జరిగిందని. దానిలో కొంత భాగం వదిలివేసారని, ఆ స్థలం వదిలి వేయడానికి గల కారణం ఏమిటి, కారణమేమైనా పాఠశాలకు సంబంధించిన విషయంలో ఏమాత్రం అవకతవకలు జరిగిన ఊరుకునేది లేదని, స్కూలు తిరిగి వారం రోజుల్లో పునఃప్రారంభం అవుతున్నాయని, ఆ లోపు స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తిచేసి,



పాఠశాలకు, విద్యార్థులకు రక్షణ కల్పించాలని, బీఎస్పీ జిల్లా నాయకులు మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో మహనీయుల త్యాగాల పునాదుల మీద నడుస్తున్నటువంటి పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని. మహనీయుల యొక్క ఆశయం అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగం. ఈరోజు కాస్తో కూస్తో, అట్టడుగు వర్గాల వారు విద్యావంతులుగా తయారవుతున్నారు అంటే కారణం, ప్రధానంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలే. అలాంటి విద్యాలయాల రక్షణే బీఎస్పీ పార్టీ ప్రధాన ఎజెండా అని, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ తెలియజేశారు,

# భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి చట్టం



కోదాడ, జూన్ 3 ,ప్రభాతవార్త

:భూ సమస్యలను పరిష్కరించేందు కే ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సుల్లో అధికారులకు అందించాలన్నారు. అర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. మండలం లో వారం రోజులపాటు గ్రామ గ్రామాన సదస్సు లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తాసిల్దార్ వాజిద్ అలీ, ఆర్ ఐ లు రాజేష్, జగదీష్, నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, బండి చిన్నకోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పూర్తవుతున్న సిసి రోడ్డు పనులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3



పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో గత ప్రభుత్వం హయాంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి పూర్తి చేయకుండానే వదిలి పెట్టారు.ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను పున: ప్రారంభించి పూర్తి చేయిస్తున్నారు.సిసి రోడ్డు పనులను పూర్తి చేయడం పట్ల ఆయా వార్డు సభ్యులు, వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం పట్టణంలోని 12వ వార్డులో అసంపూర్తిగా మిగిలి ఉన్న సిసి రోడ్డు పనులను స్థానిక నాయకుల పర్యవేక్షణలో ప్రారంభించి పూర్తి చేయించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని దగ్గరుండి పనులు చేయించారు మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్ గౌడ్, 12వ వార్డ్ మాజీ వార్డు సభ్యులు జొన్నలగడ్డ రాజశేకర్ రెడ్డి, నాయకులు యానాల రామ్ రెడ్డి, వేముల వెంకన్న,మట్టిపల్లి శ్రీను, బొబ్బిలి లింగయ్య,ప్రజ్ఞపురం సత్యనారాయణ, గాయం శామ్ సుందర్ రెడ్డి ,ఎస్.కె.సమ్మద్,రహీమ్ అలీ, కరీం ఖాన్ ,సూరబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిస్కారానికే రెవెన్యూ సదస్సులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు,పట్టాదారుల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని నార్కట్‌పల్లి తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు తెలిపారు.మంగళవారం రెవెన్యూ అధికారులు టీంలుగా వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.కార్యక్రమాలలో భాగంగా సబ్బిడిగూడెం, పోతినేనిపల్లి గ్రామాలలో సదస్సులు నిర్వహించారు.పోతినేనిపల్లిలో తహశిల్దార్ ఎల్.వెంకటేశ్వర్ రావు,రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కె.వి.తరున్,మండల సర్వేయర్ బి.శ్రీనివాస్,కార్యాలయ సిబ్బంది, సబ్బిడిగూడెంలో జరిగిన సదస్సులో నాయబ్ తహశిల్దార్ ఆర్.రామకృష్ణ, అదనపు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఏ.భవాని, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించిన ఎం జి యు ఉపకులపతి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వాలంటీర్లు టి టి డబ్ల్యూ ఆర్ డి సి సూర్యాపేట మరియు టీజీ డబ్ల్యూ ఆర్ ఏ ఎఫ్ బి డి సి భువనగిరి కళాశాలలు చెందిన మనీషా , సిరివెన్నెల జూన్ 5, 6వ తేదీల్లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులోని యానెపోఈ డీమ్డ్ యూనివర్సిటీ లో జరుగు గ్లోబల్ యూత్ సమ్మిట్ 2025 కు ఎంపిక అయినట్లు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ పసుపుల మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ , టిటిడబ్ల్యూఆర్ డి సి ప్రిన్సిపాల్ సునీల,ప్రవళిక అభినందించారు..

## విద్యార్థుల పరిపూర్ణ భాగస్వామ్యంతోనే నాణ్యమైన విద్యా సంస్కరణల అమలు సాధ్యం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వేసవి సెలవులు జూన్ 1తో ముగిసి జూన్ 2 నుండి విద్యా సంవత్సరం మొదలైన దృష్ట్యా ,రెండు మరియు నాల్గవ సెమిస్టర్ విద్యార్థులకు అత్యంత కీలక సమయమైనందున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎం జి యు సంస్కరణల సాఫల్యానికి భాగస్వాములు కావాలని ఎంజియు ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. నాణ్యమైన విద్య వారి భాగస్వామ్యంతో మాత్రమే సాధ్యమని అందుకు 75 శాతం హాజరు, అధ్యయనం, పరిశోధన చర్చలు చాలా ముఖ్యమని అన్నారు. ఎంజీయూ పరిధిలోని నాలుగు కళాశాలలో తరగతులు, వసతి గృహాలు సైతం ప్రారంభమైన దృష్ట్యా విద్యార్థులు వేసవి స్వల్ప నిడివి ముగిసినందున ఇక తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు.

## యాదయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఉషయ్య



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామపంచాయితీ పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మానుపాటి యాదయ్య గుండెపోటుతో హఠాత్తు మరణం చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య మంగళవారం యాదయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, గుత్త నర్సి రెడ్డి, మాజీ ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, మైల యాదయ్య, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,సోమనబోయిన లింగయ్య, జమాండ్ల నితిన్ రెడ్డి, కొండా అనిల్ మధు, బింగి శీను కృష్ణారెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాగర్ల సైదులు, రేగట్టె శ్రీనివాస్ రెడ్డి,మంగళవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ యల్లారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, ముఖ్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## హరీష్‌రావుకు జన్మదిన శుభాకాంక్షలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 3

తెలంగాణ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకు ముందస్తు (03.06.2025) పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారునల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి.మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబ సభ్యులతో శేషజీవితం గడపాలి

**తనతో కలిసి చదివి పదవీ విరమణ పొందిన మిత్రుడికి మంత్రి సూచన**



తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త

విశ్రాంత జీవితం ఆరోగ్యంగా గడపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మిత్రుడు బొగ్గుల వెంకట్రామిరెడ్డికి సూచించారు. ఇంటర్‌లో కలిసి తనతో కలిసి చదువుకున్న గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు అయిన బొగ్గుల వెంకటరామిరెడ్డి 41 సంవత్సరాల పాటు పనిచేసి పదవీ విరమణ పొందగా మంగళవారం మంత్రి ఆయన ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 41 సంవత్సరాల పాటు సంస్థలో సంస్థ మనుగడ కోసం పోరాటాలు చేసి, పదవీ విరమణ పొందావని, ప్రస్తుతం శేష జీవితం కుటుంబ సభ్యులతో గడపాలని ఆకాంక్షించారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను ఓ మిత్రుడిగా నా దృష్టికి తీసుకురావడం వాటిని పరిష్కరించడంతో ఇద్దరికి ఉన్న సాన్నిహిత్యం గొప్పగా ముగిసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



తల్లాడ జూన్ 3 ప్రభాతవార్త

తల్లాడ రైతువేదిక నందు వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన విత్తుకొద్దీపంట కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతులకు వరి వరంగల్ 44 (సిద్ది) అనే రకం మరియు పెసర రకం (ఎం జి జి 385 )అనే రకాన్ని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్, శ్రీ డా. కే . రవి కుమార్ గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీ ఎండీ .తాజుద్దీన్ గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యూనివర్సిటీ నుంచి యూనివర్సిటీలో తయారైన మూల విత్తనాలను(ఫౌండేషన్ సీడ్ )రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం

తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త

తల్లాడ పట్టణం మండలం కమిటీలు నియమించారు. పట్టణ అధ్యక్షులు. రాసమల పెద్దబ్బాయి ,. ప్రధాన కార్యదర్శి రాస మల్ల శివ , ఉపాధ్యక్షులు. రాస మల్ల అప్పారావు , మండల పట్టణ అధ్యక్షులు. రాస మల్ల వెంకటేశ్వర్ల (అబీ) ,.ప్రధాన కార్యదర్శి. ఉప్పెర్ల రామారావు ,ఉపాధ్యక్షులు. కన్యదేవరా రామకృష్ణ కమిటీలు ఎన్ని కోవటం జరిగినది... ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు ,జిల్లా నాయకులు రావులపాటి ఖమ్మం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ,. నగర గౌరవ అధ్యక్షులు 1 నంద్యాల రాము ,. గౌరవాధ్యక్షులు సురభి సైదులు, ఉపాధ్యక్షులు1 శ్రీరాముల విజయ్ , సహాయ కార్యదర్శి సురభి సందీప్ , ప్రచార కార్యదర్శులు కొలిపాక గౌస్ బాబు , చిట్యాల సైదు బాబు, రాసమాల శ్రీకాంత్,. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక కమిటీ సభ్యులు తల్లాడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. అలాగే భారీ ర్యాలీ తీయటం జరిగినది ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు జై నాయి. జై జై నాయి నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి... నినాదాలు చేశారు.

## శోభారాణికి నివాళులర్పించిన ఐజెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త

ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన దాసరి శోభారాణి చిత్రపటానికి ఐజెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మొహిద్దిన్ నివాళులర్పించారు. మంగళవారం వారు ఐజేయూ జిల్లా కమిటి సభ్యులు దాసరి శ్రీనివాసరావును శోభారాణి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆత్మస్థైరంతో ముందుకు సాగాలని కోరుతూ సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గోపి, ఏపూరి రాజారావు, ఎండి బహదూర్, రవితేజ, పాటిబండ్ల మహేష్, గొడ్ల బాబూరావు, దేవబత్తిని సీతారాములు, కె. నిర్మల్‌రాజు, పగడాల వెంకట కృష్ణ పాల్గొన్నారు.